# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మనసేత్రం
Follow
పేజీలు 12

ఆదివారం, 15 డిసెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నేటి నుంచి గ్రూప్ 2 పరీక్షలు

హైదరాబాద్: టీజీపీఎస్సీ 783 గ్రూప్-2 పోస్టులకు రాతపరీక్షలు నేటి నుంచి రెండు రోజుల పాటు డిసెంబర్ 15, 16వ (ఆది, సోమవారం) జరగనున్నాయి. ఈ గ్రూప్-2 పరీక్షకు మొత్తం 5.57 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 33 జిల్లాల్లో 1,368 పరీక్ష కేంద్రాలు సిద్ధమయ్యాయి. టీఎస్‌పీఎస్సీ గ్రూప్-2లో మొత్తం నాలుగు పేపర్లు ఉంటాయి. పేపర్-1 డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 ఉంటుంది. అలాగే డిసెంబరు 16వ తేదీన పేపర్-3 పరీక్షను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, పేపర్-4 పరీక్షను మ. 3:00 గంటల నుంచి సా. 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు.

# ఇక కామన్ డైట్



## ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లకు ఒకే మెనూ

### ఇది పునాది మాత్రమే.. ముమ్ముందు మరింత చేస్తాం

- విద్యార్థులపై పెడుతున్నది ఖర్చు కాదు.. భవిష్యత్ పెట్టుబడి
- మల్టీ టాలెంటెడ్ హబ్‌లుగా గురుకుల విద్యాలయాలు
- గ్రీన్ చానల్ ద్వారా ప్రతినెలా 10 లోపు నిధులు విడుదల
- చిలుకూరు గురుకులంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

**చేవెళ్ల, డిసెంబర్ 14 :** అన్ని గురుకుల విద్యాసంస్థల్లోనూ కామన్ డైట్ అమలు చేయనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నదని చెప్పారు. గురుకుల పాఠశాలలు, కాలేజీలను మల్టీ టాలెంటెడ్ ఎడ్యుకేషన్ హబ్‌లుగా తీర్చిదిద్దుతామని స్పష్టంచేశారు. ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలాంటివని పేర్కొన్నారు. సంక్షేమంలో పెట్టే ప్రతిపైసా ఖర్చు కాదన్నారు. విద్యాశాఖ, విద్యార్థులపై పెడుతున్నది ఖర్చుకాదని.. తెలంగాణ భవిష్యత్ సంపద కోసం పెడుతున్న పెట్టుబడి అని అన్నారు. శనివారం రంగారెడ్డి జి ల్లా మొయినాబాద్ మండలంలోని చిలుకూరులోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూ ల్‌లో కామన్ డైట్ మెనూను సీఎం ఆవిష్కరించారు. అనంతరం మద్రాస్ ఐఐటీలో చేరి న గురుకుల విద్యార్థి వై సాయిరాం, జడ్ అ మన్ , ఉస్మానియా మెడికల్ కాలేజీలో సీ టు సాధించిన జీ శ్రుతికి ల్యాప్‌ట్యాప్‌లు, పి జియోథెరపీలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన బీ దీక్షిత, రుక్మాపూర్ సై నిక్ కాలేజీ నుంచి ఎన్డీయేకు సెలెక్ట్ అయిన సిద్ధార్థకు నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థిని ఫ్యూచర్ గోల్ ఏంటని సీఎం అడగగా. ఐఐటీయన్ అని చె ప్పడంతో గుడ్ లక్ అని అభినందించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విదార్థుల దశదిశను మార్చే డైట్, కాస్మొటిక్ చార్జీలు పెం చామన్నారు. దీంతోపాటు విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించి రాష్ట్ర పునర్నిర్మాణం లో భాగస్వాములను చేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని స్పష్టంచేశారు.

**గురుకులాలపై అపోహ తొలగిస్తాం**

సాధారణంగా రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివే వాళ్లకు తక్కువ టాలెంట్, ప్రైవేట్ స్కూళ్లలో చదివే వాళ్లకు ఎక్కువ టాలెంట్ ఉంటుందని అపోహ బలంగా నాటుకుపోయిందని సీఎం అన్నారు. గత ప్రభుత్వాలు గురుకులాలను పట్టించుకోకపోవడం తోనే ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. రెసిడెన్షియల్ స్కూళ్లు అంటేనే మల్టీ టాలెండెట్ ఇనిస్టిట్యూట్స్ అని, ఉమ్మడి ఏపీ సీఎంగా పీవీ నరసింహారావు ఉన్నప్పుడు ఈ స్కూ ల్స్ విధానాన్ని ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. 1971లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సర్వేల్‌లో స్కూల్ ప్రారంభించి.. విద్యార్థు లకు అ వకాశం కల్పిస్తే ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్‌లు అయ్యారని తెలిపారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా ఉన్న బుర్రా వెంకటేశ్వం, మాజీ డీ జీపీ మహేందర్‌రెడ్డి కూడా ఈ స్కూల్ వి ద్యార్థులేనని చెప్పారు. పేద పిల్లలు మాత్ర మే ఈ స్కూళ్లలో చదువుతారనే అపోహను తొలగించి.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు విశ్వాసం కలిగించాలని ప్రభుత్వం ని ర్ణయించిందని తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులతో ఒక కమిటీని వేసి గురుకులాల్లో విద్యాప్రమాణాలు పెంచడంతోపాటు నాణ్యమైన వసతులు కల్పిం చాలనే దృఢ సంకల్పంతో ముందుకెళ్తున్నామని - మిగతా 2వ పేజీలో

## కురుమలు మృదు స్వభావులు

- బహుజనుల ప్రభుత్వం
- పథకాలతో బలహీనవర్గాలకే ఎక్కువ లబ్ధి..
- రాష్ట్రంలో కులగణన 98% పూర్తయింది
- ఎన్నికల్లో వారి ప్రాతినిధ్యం పెంచుతాం
- వరంగల్ విమానాశ్రయానికి..
- కొమురయ్య పేరు పెట్టడంపై ఆలోచిస్తాం
- 'దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మగౌరవ భవనం' ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్
- ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ అనుకూలం
- నియామకాల్లో మాదిగలకు ప్రాధాన్యం
- ఓయూ చరిత్రలో తొలిసారి వీసీగా చాన్స్
- 'గ్లోబల్ మాదిగ డే-2024'లో సీఎం

2లో



## భారీ మార్పులు తెస్తాం



- వేలెత్తి చూపకుండా పరీక్షలు నిర్వహిస్తాం!
- జనవరి నాటికి ప్రభుత్వానికి కొత్త యాక్షన్ ప్లాన్ ఇస్తాం
- దాని ప్రకారమే యూపీఎస్సీకి దీటుగా పరీక్షలు నిర్వహిస్తాం
- మార్చిలోగా గ్రూప్-1, 2, 3 పరీక్షల ఫలితాలు విడుదల
- మీడియా సమావేశంలో టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, డిసెంబర్ 14:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ)లో త్వరలోనే పలు సంస్కరణలు, భారీ మార్పులు తీసుకురానున్నట్లు టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. 2025లో పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తామని, ఒక తేదీ అనుకుంటే అదే తేదీలో పరీక్షలు నిర్వహించేలా యాక్షన్ ప్లాన్‌ను రూపొందిస్తామని చెప్పారు. ఆది, సోమవారాల్లో రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న గ్రూప్-2 పరీక్షల ఏర్పాట్లు, యూపీఎస్సీ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్-ఎస్‌సీ) చైర్మన్లతో సమావేశంపై హైదరాబాద్ నాంపల్లిలోని టీజీపీఎస్సీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మార్చి వరకు వివిధ పోటీ పరీక్షల ఫలితాలన్నీ విడుదల చేస్తామని, మార్చిలోగా గ్రూప్-1, 2, 3 ఫలితాలను వెల్లడిస్తామని చెప్పారు. 783 పోస్టుల భర్తీకి 2022లో ఇచ్చిన గ్రూప్-2 నోటిఫికేషన్ ప్రకారం.. 2024లో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. గత వారంలో సుప్రీంకోర్టు, హైకోర్టులలో కేసులు గెలిచామని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అన్ని అడ్డంకులు తొలిగిపోయి సాఫీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా మొత్తంగా - 2వ పేజీలో

## స్థానిక పోరుకు బీఆర్ఎస్ కసరత్తు

### ఆర్థికంగా ఉన్న నేతలను దింపేందుకు ప్రయత్నాలు

- మెజార్టీ సీట్లు గెలిచేలా వ్యూహరచన
- కాంగ్రెస్ హామీలను ఎండగట్టేందుకు శిక్షణ
- ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు ఎత్తులు
- డిసెంబర్ చివరిలో మండలస్థాయి సమావేశాలు




**హైదరాబాద్, డిసెంబర్ 14:** రాష్ట్రంలో జనవరిలో స్థానిక సం స్థలకు ఎన్నికలు జరుగుతాయని ప్రచారం జోరుగా సాగుతున్నది. ఇప్పటికే వివిధ పార్టీ ల నేతలు అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో పడ్డారు. ఆర్థికంగా ఉన్న నేతలతో నియోజకవర్గాల నేతలు మంతనాలు జరుపుతూ ఈ సారి సర్పంచ్‌గా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచనప్రాయంగా ఆదేశించినట్టు తెలుస్తోంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ స్థానిక పోరులో సత్తా చాటేందుకు కసరత్తు చేస్తోంది. ఈసారి తమ బలం నిరూపించుకోకుంటే భవిష్యత్తులో పార్టీ మనుగడ కష్టమని భావించిన ఆపార్టీ సీనియర్లు ఎన్నికలకు ముందుస్తు ఏర్పాట్లకు సిద్ధమయ్యారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు ఎన్ని, అధికారం చేపట్టాక ఎన్ని అమలు చేశారు? వంటి అంశాలను వివరించేందుకు మండల, గ్రామస్థాయి కార్యకర్తలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపుతూ ప్రచారం చేపట్టనున్నట్లు వారు చెప్తున్నారు. బీఆర్ఎస్ బలం పుంజుకునేందుకు, భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో శ్రేణులు చురుకుగా పనిచేసేందుకు పంచాయతీ ఎన్నికల గెలుపు ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలు ఉండగా.. వాటికి కేసీఆర్ హయాంలో రెండు పర్యాయాలు - మిగతా 2వ పేజీలో

## 'ఉద్యమ' కాల తెలంగాణ తల్లినే ఆరాధిస్తాం

### తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే ధైర్యం ఎవరికీ లేదు

### రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




**సాక్షి:** తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే ధైర్యం ఎవరికీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తాము ఉద్యమ సమయం నుంచి ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్నే ఆరాధిస్తామని స్పష్టంచేశారు. తెలంగాణ తల్లి విగ్రహాలను - 2వ పేజీలో

## నటుడు అల్లు అర్జున్ విడుదల



- శనివారం ఉదయం 6:40 గంటలకు విడుదల
- చట్టాన్ని గౌరవిస్తాను..
- సంధ్యా తొక్కిసలాటలో నా ప్రమేయం లేదు
- మద్దతుగా నిలిచిన వారందరికీ కృతజ్ఞతలు
- బాధిత కుటుంబాన్ని త్వరలో కలుస్తా
- మీడియాతో అల్లు అర్జున్

**హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 14:** సినీ నటుడు అల్లు అర్జున్ చంచల్‌గూడ జైలు నుంచి శనివారం ఉదయం విడుదలయ్యారు. సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14రోజుల రిమాండ్ విధించడంతో శుక్రవారం సాయంత్రం చంచల్ గూడ జైలుకు తరలించిన విషయం తెలిసిందే. అయితే ఈ క్రమంలో హైకోర్టులో ఆయన బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేయగా వాదోపవాదనల అనంతరం అదేరోజు సాయంత్రం.. రూ.50 వేల పూచీకత్తుతో పాటు నాలుగు వారాలపాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్ న్యాయవాదులు రూ.50వేల - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 15 డిసెంబర్, 2024

# నటుడు అల్లు అర్జున్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పూచీకత్తును జైల్ సూపరింటెండెంట్‌కు సమర్పించారు. అయితే హైకోర్టు నుంచి చంచల్‌గూడ జైలు అధికారులకు బెయిల్ పత్రాలు శుక్రవారం రాత్రి ఆలస్యంగా అందాయి. దీంతో అల్లు అర్జున్ రాత్రంతా జైలులోనే ఉండాల్సి వచ్చింది. శనివారం ఉదయం 6:40 గంటలకు చంచల్‌గూడ జైలు వెనుక గేటు నుంచి అల్లు అర్జున్‌ను పోలీసులు విడుదల చేశారు. ఎస్కార్ట్ వాహనం ద్వారా ఆయన్ను పంపించారు. జైలు నుంచి నేరుగా గీతా ఆర్ట్స్ కార్యాలయానికి వెళ్లిన అల్లు అర్జున్.. ఆ తర్వాత జూబ్లీహిల్స్‌లోని నివాసానికి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఆయన నివాసం వద్ద పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. అల్లు అర్జున్‌తో పాటు ఈ కేసులో అరెస్టయిన మరో ఇద్దర్ని కూడా విడుదల చేసినట్లు జైలు అధికారులు వెల్లడించారు.

**బాధిత కుటుంబానికి అండగా ఉంటా : అల్లు అర్జున్**

క్లిష్ట సమయంలో తనకు మద్దతుగా నిలిచిన వారందరికీ అల్లు అర్జున్ కృతజ్ఞతలు తెలిపారు. జైలు నుంచి విడుదలైన అనంతరం ఆయన తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. 'దేశవ్యాప్తంగా నాకు మద్దతు ఇచ్చిన వారందరికీ ధన్యవాదాలు. మీ ప్రేమాభిమానాలతో నా హృదయం నిండిం ది. నాపై అపరిమితమైన ప్రేమచూపించిన నా అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు' అని అన్నారు. సంధ్య థియేటర్ వద్ద చోటు చేసుకున్న ఘటన గురించి మాట్లాడుతూ.. దుర దృష్టకర ఘటన. ఆ కుటుంబానికి జరిగిన దానికి నేను ఎంతగానో చింతిస్తున్నా. అన్ని విధాలుగా వారికి అండగా ఉంటా. ఉద్దేశపూర్వకంగా జరిగిన ఘటన కాదు. ప్రమాదవ శాత్తూ జరిగింది. అనుకోకుండా జరిగిన ఘటనలో నా ప్రమేయం లేదు. కుటుంబంతో కలిసి నేను థియేటర్‌లో సినిమా చూస్తున్నప్పుడు ఇది చోటుచేసుకుంది. సుమారు 20ఏళ్ల నుంచి ఆ థియేటర్‌కు వెళ్తున్నా.. దాదాపు 30సార్లు అక్కడ సినిమా చూశా. గతంలో ఎప్పుడూ ఇలాంటి ఘటన జరగలేదు. త్వరలో బాధిత కుటుంబాన్ని కలుస్తా ను. చట్టాన్ని గౌరవిస్తానని, ప్రస్తుతం కేసు కోర్టులో ఉంది కాబట్టి దీని గురించి మాట్లాడాలనుకోవడం లేదని అల్లు అర్జున్ అన్నారు. ఈ సందర్భంగా జాతీయ, స్థానిక మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. రిలీజ్ అయి ఇంటికి వచ్చిన అల్లు అర్జున్‌ను చూసి ఆయన కుటుం బ సభ్యులు భావోద్వేగానికి లోనయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సినీ నటులు జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్.. అల్లూ అర్జున్‌కు ఫోన్ చేసి పరామర్శించారు.

# భారీ మార్పులు తెస్తాం

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు 75 వేల మంది సిబ్బంది పరీక్ష నిర్వహణ విధుల్లో పాల్గొంటున్నారన్నారు. 75 శాతం మంది ఇప్పటి వరకు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. పరీక్షలు రాసే అభ్యర్థులు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోవద్దని ఆయన సూచించారు. ఆ పోస్ట్ నాదే.. అనే కాన్ఫిడెన్స్‌తో పరీక్ష రాయాలన్నారు. ఓఎంఆర్ షీట్ ను అభ్యర్థులు పక్కాగా చెక్ చేసుకోవాలని.. బయోమెట్రిక్ లేకుండా పరీక్ష రాసేందుకు వీలులేదని వెంకటేశం తెలిపారు. బయోమెట్రిక్ లేకుంటే ఆ ఓఎంఆర్ షీట్ మూల్యాంకనం చేయరని స్పష్టంచేశారు.

**గతంలో గ్రూప్-2 భర్తీకి నాలుగేళ్లు పట్టింది..**

గ్రూప్-2 నోటిఫికేషన్‌ను 2015లో ఇచ్చినపుడు భర్తీకి 4 ఏండ్ల సమయం (2019) పట్టిందని వెంకటేశం చెప్పారు. పరీక్షలు వాయిదా పడుతూ వచ్చాయన్నారు. ఈసారి గ్రూప్-2 నోటిఫికేషన్‌ను 2022లో ఇచ్చి 2024లో పరీక్షను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పరీక్షకు 5.51 లక్షల మంది రాస్తున్నారని తెలిపారు. ఈసారి తక్కువ సమయంలో భర్తీ చేస్తున్నామని, గ్రూప్-2 కు పూర్తిస్థాయిలో తాము సన్నద్ధంగా ఉన్నామని తెలిపారు. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఉంటాయని, కిందిస్థాయి సిబ్బం ది నుంచి సీఎస్ వరకు అందరూ పరీక్ష నిర్వహణలో భాగస్వాములే అన్నారు. 58 స్టోరేజీ పాయింట్లలో ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నపత్రాలు అందుబాటులో పెట్టామన్నారు. అభ్యర్థులకు తప్ప అందులో ఏ ప్రశ్నలు ఉన్నాయో ఎవరికీ తెలియదన్నారు.

**ఇతర రాష్ట్రాల కమిషన్‌లు ఇక్కడికి వస్తున్నాయి..**

పేపర్ లీకేజీలు, వాయిదాలు మినహాయిస్తే గతంలో ఎన్నడూ లేనంతగా ఈ మధ్య కాలంలో టీజీపీఎస్సీ భారీగా ఉద్యోగ నియామకాలను భర్తీ చేసిందని ఆయన తెలిపారు. ఈక్రమంలోనే తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లు తెలంగాణలో పర్యటనకు వస్తున్నాయని చెప్పారు. యూపీఎస్సీ కేవలం ఏడాదిలో 5 వేల ఉద్యోగాలపైన మాత్రమే భర్తీ చేస్తుందని, ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ లాంటి సంస్థలు నియామకాలు చేపడ తాయన్నారు. కానీ, టీజీపీఎస్సీ కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు అన్ని విభాగాల ఉద్యోగాలను చేపడుతోందని వెల్లడించారు.

**జాబ్ క్యాలెండర్‌పై జనవరిలో ఫోకస్..**

కొత్త నోటిఫికేషన్ల విషయంలో జాబ్ క్యాలెండర్ ప్రకారం చూసి జనవరినాటికి స్పష్టత ఇస్తామని ఆయన చెప్పారు. కొంతమంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యేటప్పుడు చివరి నిమిషంలో వెళ్తుంటారు. అలా కాకుండా గంట ముందే వెళ్లాలని సూచించారు. ఒకే రోజు వేర్వేరు పరీక్షలు ఉన్నాయని, అయితే ఐదు వేల మంది కోసం, ఐదు లక్షల మంది రాసే పరీక్షలను వాయిదా వేయలేమన్నారు. అభ్యర్థుల జీవితాలను ఇరకాటంలో పెట్టలేమన్నారు. టీజీపీఎస్సీ చిన్న సంస్థే కానీ, రాష్ట్రస్థాయిలో అన్ని నియామకాలు చేపట్టే సంస్థ అన్నారు. సీబీటీ (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) పద్ధతిలో పరీక్ష నిర్వహించిన ఏకైక రాష్ట్రం తెలంగాణే అన్నారు. గ్రూప్-2ను కూడా సీబీటీ విధానంలో నిర్వహించవచ్చు.. కానీ, 28 వేల మంది రాసేందుకు మాత్రమే అవకాశం ఉందని, ఎక్కువ సమయం పడుతుందన్నారు. టీజీపీఎస్సీలో కొత్తగా 80 మందిని డిప్యుటేషన్ విధానంలోకి తీసుకుంటున్నామని తెలిపారు. న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా, పేపర్ల లీకేజీని కట్టడి చేసేందుకు పోలీసు, సీబీఐ సలహాలు, సూచనలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు టీజీపీఎస్సీ దాదాపు 13 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. పరీక్షల నిర్వహణపై అవసరమైతే మేధావుల సలహాలు, సూచనలు తీసుకుంటామని బుర్రా వెంకటేశం చెప్పారు.

**ఇకపై 6 నెలల్లో పరీక్ష ప్రక్రియ పూర్తిచేస్తాం..:** టీజీపీఎస్సీపై నమ్మకం కలిగేలా సంస్కరణలు చేపట్టబోతున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష ఫలితాల్లోనూ ఎవరూ ఊహించనంత వేగం పెంచుతామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్ లాంటి వాటికి 6 నుంచి 9 నెలల్లో పరీక్ష ప్రక్రియను పూర్తిచేస్తామని, కేవలం సింగిల్ పరీక్ష విధానముంటే 6 నెల్లలో ప్రక్రియను పూర్తిచేస్తామని చెప్పారు. 2025లో కొత్త నోటిఫికేషన్లన్నీ పకడ్బందీగా ఇస్తామని, ఒక తేదీ అనుకుంటే అదే తేదీలో పరీక్ష నిర్వహణ, ఫలితాలు విడుదల చేస్తామన్నారు. ఉద్యోగాల భర్తీలో టీజీపీఎస్సీ కమిట్‌మెంట్, స్పీడ్‌పై నమ్మకం కల్గిస్తామన్నారు.

**యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ అధ్యాయనానికి ఢిల్లీకి..**

టీజీపీఎస్సీని మరింత పటిష్టం చేసేందుకు ఈనెల 18, 19 తేదీల్లో ఢిల్లీకి, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులందరం వెళ్తున్నామని ఆయన చెప్పారు. 18న ఉదయం యూపీఎస్సీ చైర్మన్‌తో, సాయంత్రం ఇతర అధికారులతో కలిసి భేటీ అవుతామన్నారు. 19న ఎస్ఎస్‌సీ కమిషన్ చైర్మన్‌తో, సాయంత్రం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) చైర్మన్‌తో సమావేశమవుతామన్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియ లో ఈ సంస్థలు అమలుచేసే సంస్కరణలు, విధివిధానాలను తెలుసుకుంటామని చెప్పారు. పరీక్షల నిర్వహణ, మూ ల్యాంకనం తదితర అంశాలపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి జనవరి నాటికి కొత్త యాక్షన్ ప్లాన్‌ను ఇస్తామని, దానిప్రకారమే కొత్త నోటిఫికేషన్లు ప్రకటిస్తామని చెప్పారు. ఏ రాష్ట్రంలోనూ ఏ పోస్టుకు 1:3 లో అభ్యర్థులను పిలవరని, మన దగ్గరే పిలుస్తున్నారని, ఈ అంశాన్ని కూడా పరిశీలి స్తామన్నారు. యూపీఎస్సీకి ధీటుగా పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు.

# ఇక కామన్ డైట్



(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు.

**డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచినం**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల డైట్, కాస్మొటిక్ చార్జీలు, మౌలిక వసతులకు ప్రా ధాన్యం ఇవ్వలేదని రేవంత్‌రెడ్డి మండిపడ్డా రు. ఈ విషయంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని నివేదిక తెప్పించుకొని చూస్తే.. 2008 తర్వాత మళ్లీ చార్జీలు పెంచలేదని తెలిసిందన్నారు. తమ ప్రభు త్వం ఒకేసారి డైట్ చార్జీలు 40 శాతం, కా స్మొటిక్ చార్జీలు 200 శాతానికి పైగా పెంచామని స్పష్టంచేశారు. ఇది పునాది మాత్రమే నని, మున్ముందు మరింత చేస్తామన్నారు.

**అకాడమిక్ ప్రారంభం రోజే బుక్కులు, డ్రెస్సులు**

గురుకులాల్లో వందల మంది విద్యార్థులకు నాలుగే టాయిలెట్లు ఉన్నాయని, తా గేందుకు నీళ్లు, కప్పుకొనేందుకు దుప్పట్లు లేవని రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. పా ఠశాలలు ప్రారంభమైన రోజే పిల్లలకు బుక్స్ ఇవ్వలేదని పేపర్లు, టీవీల్లో చూస్తుంటామని.. ఇందుకు కారణం ఎవరని ప్రశ్నించా రు. దీనికి శాశ్వత పరిష్కారం చూపించాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పారు. ఏడాది ముందే పుస్తకాలు, దుస్తులు ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్కూల్ డ్రెస్సులు కుట్టే పనిని రాష్ట్రంలోని 65 లక్షల మహిళా సంఘాలకు అప్పగించామని.. రూ.25 నుం చి రూ.75కు కూలి పెంచామని తెలిపారు. బడి మొదటి రోజే ఒక్కో జత బట్టలతోపాటు పుస్తకాలు అందజేసేలా చర్యలు చేప ట్టామని చెప్పారు. రెసిడెన్షియల్ స్కూళ్లకు ఉచితంగా కరెంట్ ఇస్తామని ప్రకటించారు.

**వారానికి రెండు రోజులు కలెక్టర్ల పర్యటన**

ఇటీవల హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగడమే కాదు ఒక అమ్మాయి చనిపోవడం బాధాకరమని సీఎం అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఇకపై కలెక్టర్లు, ఉన్నతాధికారులు వారంలో రెండు రోజులు గురుకులాలను సందర్శించి, విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని ఆదేశించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం పర్యటించాలని సూచించారు. విద్యార్థులతోనూ మెస్ మేనేజ్‌మెంట్ కమిటీలు ఏర్పా టు చేయాలని ఆదేశించారు. తాను కూడా హాస్టళ్లను విజిట్ చేసి విద్యార్థులతో ఇంటరాక్ట్ అవుతానని, ఎవరైనా తప్పిదాలకు పా ల్పడితే కచ్చితంగా శిక్షిస్తామని హెచ్చరించారు. గ్రీన్‌చానల్ ద్వారా ప్రతినెలా 10లో గా నేరుగా రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీకు అటోమెటిక్‌గా నిధులు విడుదలయ్యేలా ఆదేశాలు ఇచ్చానని తెలిపారు.

**ఏటీసీలుగా 75 ఐటీఐలు**

రాష్ట్రంలో 60 ఏండ్ల కింద మొదలుపెట్టిన 75 ఐటీఐలే నేటికీ కొనసాగు తున్నాయని, అందులో ట్రైనింగ్ తీసుకొని బయటికొస్తే.. నేర్చుకున్న దానికి, చేసే దానికి పొంతన ఉండటం లేదని సీఎం చెప్పారు. అందుకే టాటా ఇన్‌స్టిట్యూట్‌తో మాట్లాడి 75 ఐటీఐలను ఏటీసీ (అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు)గా మార్చనున్నట్టు వెల్లడించారు. ఇందుకోసం రూ.2,400 కోట్లు ఖర్చు అవుతుండగా టాటా కంపెనీ రూ.2,100 కోట్లు, ప్రభుత్వం రూ.300 కోట్లు భరిస్తోందని తెలిపారు. ఇందులో నేపుణ్య శిక్షణ ఇవ్వ డం తోపాటు ఉద్యోగాలు ఇచ్చేందుకు టా టా కంపెనీ ముందుకొచ్చిందని, రాష్ట్రంలో ఇదొ క గొప్ప మార్పు అని స్పష్టంచేశారు. ఇంజినీరింగ్ విద్యా విధానాన్ని కూడా మార్చాలని నిర్ణయించామని, నాలుగేళ్ల థియరీ స్థానం లో, ఇప్పుడు రెండేళ్లు థియరీ మరో రెండేళ్లు మల్టీ నేషనల్ కంపెనీల్లో శిక్షణ పొందేలా మార్పు చేస్తున్నామని చెప్పారు. ఆ సమయంలో స్టయిఫండ్ కూడా వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

**చిల్కూరుస్కూల్‌కు ఏది కావాలన్నా ఇస్తాం**

టాయిలెట్లు, క్లాస్ రూమ్స్, స్టేడియం కావాలని చిలుకూరు గురుకులం ప్రిన్స్‌పాల్ అడిగారని, తప్పకుండా అన్నీ ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇక్కడి విద్యార్థులు ప్రపంచంతో పోటీపడే విధంగా వసతులు కల్పించాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్‌ను ఆదేశించారు. 1987లో మొదలైన ఈ స్కూల్‌ను అప్‌గ్రేడ్ చేసుకోవాల్సిన అవసరం ఉందని, తనకు నివేదిక ఇస్తే వెంటనే మంజూరు చేస్తానని చెప్పారు. రాష్ట్రంలో ఎన్నో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ స్కూళ్లు మంజూరయ్యాయి గానీ, పౌల్ట్రీ ఫా మ్స్‌లోనో, దివాళా తీసిన కాలేజీల్లోనే వీటిని నడుపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రతి నియోజకవర్గం లో 25 ఎకరాల్లో రూ.120 నుంచి రూ.150 కోట్లతో కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈసారి విద్యాశాఖకు రూ.21 వేల కోట్లు కేటాయించామని, భవిష్యత్‌లో మరింత పెంచుతామని తెలిపారు.

**స్పోర్ట్స్ యూనివర్సిటీపై అసెంబ్లీలో బిల్లు పెడుతాం**

140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలంపిక్స్‌లో ఒక్క గోల్డ్ మెడల్ కూడా రాకపోవడం ప్రపంచ దేశాల ముందు అవమానకరమని సీఎం అన్నారు. తాను ఇటీవల సౌత్ కొరియాలోని స్పోర్ట్స్ యూనివర్సిటీకి వెళ్లానని, ఆ దేశానికి ఒలంపిక్స్‌లో 32 మెడల్స్ వస్తే.. ఈ వర్సిటీకే 16 వచ్చాయన్నారు. అందులో ఒక అమ్మాయికి అర్చరీలో 3 గోల్డ్ మెడ్స్ వచ్చాయని గుర్తుచేశారు.

**యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ**

ప్రభుత్వ ఆధ్వర్యంలో చాలా వర్సిటీలు ఉన్నాయని, అయితే అనుకున్న స్థాయిలో పనిచేయడం లేదని రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకే తాము రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని 60 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. పీపీపీ(పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానంలో ఏర్పాటు చేస్తున్న ఈ వర్సిటీకి అనంద్ మహేంద్ర చైర్మన్‌గా ఉండాడని, రెడ్డి ల్యాబ్స్, అరబిందో లాంటి ఫార్మా, వివిధ ఐటీ కంపెనీల సీఈవోలు బోర్డు సభ్యులుగా ఉంటారని తెలిపారు. వాళ్లే సెలబస్ తయారు చేసి, వాళ్లే విద్యార్థులను సెలెక్ట్ చేసి సర్టిఫికెట్, డిప్లొమా, డిగ్రీ కోర్సులే నేర్పించి.. ఉద్యోగాలు కూడా ఇస్తారన్నారు.

# కురుమలు మృదు స్వభావులు



**హైదరాబాద్, డిసెంబరు 14:** కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాల, బహుజనుల ప్రభుత్వమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారి కోసమే పలు పథకాలను చేపట్టి అమలు చేస్తోందని చెప్పారు. రైతు రుణమాఫీలో అత్యధికంగా బలహీన వర్గాలకే న్యాయం జరిగిందని, వరి ధాన్యానికి ఇస్తున్న రూ.500 బోనస్‌తో, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల మేర వైద్యంతో పథకాలతో బలహీన వర్గాలకే అధికంగా ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు. నగర శివార్లలోని కోకాపేటలో నిర్మించిన 'దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మగౌరవ' భవనాన్ని శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బలహీన వర్గాల విద్యార్థులకు డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచడానికి గత పాలకులకు పదేళ్లుగా మనసు రాలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చాక 40 శాతం మేర డైట్ చార్జీలు, 200 శాతం మేర కాస్మొటిక్ చార్జీలను పెంచామని తెలిపారు. పిల్లలకు మంచి భోజనం, నాణ్యమైన విద్యను అందించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. కాగా, కురుమలు నమ్మకస్తులు, "ఎవరికీ కష్టం, నష్టం కలిగించకూడదనే మృదు స్వభావం కలిగినవాళ్లు అని అన్నారు. తమ శ్రమను నమ్ముకునేవాళ్లు.. అవసరైతే ఒక గంట ఎక్కువ పని చేయాలనుకునేవాళ్లు అని తెలిపారు. అలాంటి కురుమల సామాజికవర్గం నుంచి వచ్చిన దొడ్డి కొమురయ్య గొప్ప పోరాట యోధుడు అని కొనియాడారు.

తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి..

నిజాం సర్కారుకు, రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ రైతాంగ పోరాటాన్ని దొడ్డి కొమురయ్య ముందుండి నడిపారని సీఎం రేవంత్ అన్నారు. రజాకార్లను గ్రామాల్లోకి రానీయకుండా అడ్డుకట్ట వేయాలని, దొరల పెత్తనాన్ని, ఆధిపత్యాన్ని అణచడానికి దుడ్డు కర్రల సంఘాన్ని పెట్టి బడుగులు, దళితులను కాపాడారని, ఆయన జ్ఞాపకార్థం ఒక భవనాన్ని నిర్మించి, ప్రారంభించుకున్నామని పేర్కొన్నారు. రేపటి భవిష్యత్తు తరాలు గొర్రెలు, బర్రెల చుట్టూ తిరగకుండా, పీజీలు, పీహెచ్‌డీలు చదివి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో చేపట్టిన కులగణన ఇప్పటికి 98 శాతం పూర్తయిందని, మిగిలిన రెండు శాతం కూడా పూర్తయ్యాక.. రాష్ట్రంలో కురుమ సోదరులు ఎంత మంది ఉన్నారో పక్కాగా లెక్క తేల్చి.. రాబోయే స్థానిక సంస్థలు, శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో కురుమ సోదరుల ప్రాతినిధ్యాన్ని పెంచుతామని ప్రకటించారు. మొన్నటి శాసనసభ ఎన్నికల్లో కురుమలు, యాదవులకు చెరో రెండు సీట్లు ఇచ్చామని గుర్తు చేశారు. కురుమల్లో ఎవరికి అవకాశం వచ్చినా అందరూ కలిసికట్టుగా ఉండి గెలిపించుకుంటేనే ఉనికి, మనుగడ కొనసాగుతుందని అన్నారు. అలాగైతేనే ఏ రాజకీయ పార్టీ అయినా టికెట్ ఇస్తుందని, లేకపోతే.. కురుమలకు గెలిచే అవకాశాలు తక్కువగా ఉంటాయని, వేరేవారికి టికెట్లు మళ్లిస్తాయని తెలిపారు. బీర్ల ఐలయ్య విప్ అయ్యారంటే కురుమలు ఎమ్మెల్యేగా గెలిపించినందువల్లేననే విషయాన్ని గుర్తుంచుకోవాలని సీఎం అన్నారు. "పక్క రాష్ట్రం (కర్ణాటక)లో సీఎం సిద్దరామయ్య కురుమ సోదరుడు. 40, 50 ఏళ్లుగా రాజకీయాల్లో ఉండి, ఒక ముఖ్యమంత్రిగా రాణిస్తున్నాడంటే కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇవ్వడం వల్లే. ఆ అవకాశాన్ని ఆయన అందిపుచ్చుకున్నారు. సందర్భం వచ్చినప్పుడు మన సంఘాన్ని గెలిపించుకోవాలంటే.. అందరూ ఏకం కావాలి" అని సీఎం సూచించారు. వరంగల్ ఎయిర్‌పోర్టుకు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలన్న ప్రతిపాదనపై సహచర మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, కర్నాటక మాజీ మంత్రి హెచ్‌ఎం రేవణ్ణ, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సీ వర్గీకరణపై వారం రోజుల్లో నివేదిక**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు కాంగ్రెస్ అనుకూలంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దీనిపై కచ్చితమైన నిర్ణయం తీసుకుంటుందంటూ ఎన్నికల ముందు రాహుల్‌గాంధీ స్పష్టమైన ప్రకటన చేశారని గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్‌లోని హోటల్ దసపల్లాలో జరిగిన 'గ్లోబల్ మాదిగ డే-2024' కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై గత ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో సరైన వాదనలు వినిపించలేదని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న ఈ కేసులో బలమైన వాదనలు వినిపించేలా దామోదర రాజనర్సింహ నేతృత్వంలో న్యాయవాదులను నియమించామని తెలిపారు. తీర్పు రావడంలో రాష్ట్ర ప్రభుత్వం క్రియాశీల పాత్ర పోషించిందని పేర్కొన్నారు. తీర్పును తప్పకుండా అమలు చేస్తామని శాసనసభ వేదికగా ప్రకటించామని గుర్తు చేశారు. వర్గీకరణ అనేది తెలంగాణ సమస్యలాగే జటిలమైనదని, అయితే కొన్ని సందర్భాల్లో ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. మాదిగల వాదనలో బలం ఉందని, న్యాయం చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఉందన్నారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా అమలుపై అధ్యయనం చేసేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని జ్యుడీషియల్ కమిషన్‌ను నియమించామని, వారం రోజుల్లో ఈ నివేదిక వచ్చే అవకాశం ఉందని తెలిపారు. సీఎం పేషీలో మాదిగలు ఉండాలని డా.సంగీతను నియమించామన్నారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో ఎన్నడూ వీసీగా దళితుణ్ని నియమించలేదని, కానీ.. తాము మొదటి సారి అవకాశం కల్పించామని పేర్కొన్నారు. రాజకీయ పరమైన, అధికార నియామకాలు ఏవి చేపట్టినా.. మాదిగ సామాజికవర్గం అడగకముందే వారికి కావాల్సిన దానికంటే ఒక ముద్ద ఎక్కువ పెట్టేందుకే తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

# స్థానిక పోరుకు బీఆర్ఎస్ కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

ఒకే రిజర్వేషన్ విధానం తీసుకొచ్చింది. 2019లో అమలు కాగా 2025లోనూ అదే రిజర్వేషన్ వర్తించాలని పేర్కొంది. బీఆర్ఎస్ చేసిన విధానాలు ఎందుకు అమలు చేయాలని స్థానిక కాంగ్రెస్ నేతలు మంత్రులపై ఒత్తిడి చేశారు. ప్రభుత్వం కులగణన చేపట్టి జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు మారవచ్చని భావిస్తున్నది.

**ఓటర్లను మచ్చిక చేసుకునే పనిలో బీఆర్ఎస్ ఆశావహులు:** గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ ఆశావహులు ఓటర్లను మచ్చిక చేసుకునే ప్రయత్నంలో పడ్డారు. వారి పాలనలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారితో టచ్‌లో ఉంటూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు, పెన్షన్‌లు, రైతు భరోసా, పేదలకు ఇళ్లు ఇస్తామన్న హామీ నేరవేర్చలేదని ప్రచారం చేస్తున్నారు. తనను సర్పంచ్‌గా గెలిపిస్తే మరిన్ని పథకాలు అందేలా చూస్తామని హామీలు ఇస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడచినా పథకాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందించలేకపోయారు. ఈక్రమంలో కాంగ్రెస్ నేత లు స్థానిక పోరులో గులాబీ నేతలను ఢీకొట్టేందుకు వెనకడుగు వేస్తున్నారు. రేవంత్ పాలనలో కాంట్రాక్టు పనులు, రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కువగా లేకపోవడంతో ఆర్థిక వనరులు సమకూర్చుకోలేకపోయారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పాటు సంపాదించుకుని ఎన్నికలు జరిగితే కాలు దువ్వేందుకు సిద్ధమవుతున్నారు. ఈనెల చివరి నుంచి మండలస్థాయిలో కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి గ్రా మ బాధ్యులను నియమించనున్నారు. వారు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి విజయం సాధించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలను వివరించనున్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని పార్టీ సీనియర్లు ఆదేశించినట్టు తెలిసింది.

# 'ఉద్యమ' కాల తెలంగాణ తల్లినే ఆరాధిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామ గ్రామాన ప్రతిష్టించే కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'తెలంగాణ అస్తిత్వంపై దాడి-చర్చ' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహానికి కాంగ్రెస్ మాతగా నామకరణం చేస్తూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. బతుకమ్మ అగ్రవర్ణాల పండుగ అన్న కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను ఖండించారు. ఈ వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని తెలంగాణ జాతికి కాంగ్రెస్ పార్టీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. 'అందరం కలిస్తేనే అందమైన బతుకమ్మ అవుతుంది.. అందరం కలిస్తేనే అందమైన సమాజం అవుతుందన్న సందేశం ఇచ్చేది బతుకమ్మ. అలాంటి బతుకమ్మ తెలంగాణ తల్లి చేతిలో లేకపోతే తెలంగాణ సమాజంలో స్నేహశీలత, సుహృద్భావం ఎలా కనిపిస్తుంది?' అని ప్రశ్నించారు. బతుకమ్మను సీఎం అవమానించిన విషయం తెలియదా? అని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని డిమాండ్ చేశారు. బతుకమ్మ పూర్తిగా బహు జన కులాల పండుగ అని, అగ్రవర్ణాల పండుగ కానేకాదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల భావోద్వేగాలను దెబ్బ తీసే కుట్ర చేస్తుందని మరో ఎమ్మెల్సీ వాణిదేవి ఆరోపించారు.

# అసమ్మతి ప్రజాస్వామ్యానికి జీవనాడి

## ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన ప్రముఖ రచయిత, కవయిత్రి డాక్టర్ మీనా కందసామి



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: ప్రశ్నించడం ప్రజల హక్కని, అసమ్మతి ప్రజాస్వామ్యానికి జీవనాధారం అని ప్రముఖ రచయిత, కవయిత్రి డాక్టర్ మీనా కందసామీ స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని మీడియా స్టడీస్, ఆంగ్లం-ఇతర భాషల విభాగాల ఆధ్వర్యంలో 'అసమ్మతి, సంభాషణ: ప్రజాస్వామ్య సమాజంలో మానవ హక్కుల ప్రాముఖ్యత' అనే అంశంపై శనివారం ఆమె అతిథ్య ఉపన్యాసం చేశారు.

మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో డాక్టర్ మీనా మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యంలో అసమ్మతి యొక్క కీలక పాత్రపై తన అభిప్రాయాలు, దృక్పథాలను వెల్లడించారు. ప్రస్తుత సామాజిక-రాజకీయ దృశ్యాన్ని ప్రశ్నించడం యొక్క ఆవశ్యకతను ఆమె నొక్కి చెప్పారు. దైహిక సమస్యలతో విభేదించడానికి, విమర్శనాత్మకంగా పాల్గొనడానికి ప్రజలకు స్వేచ్ఛ. స్థలం ఉందా అని ఆలోచించమని ఆమె కోరారు. ప్రైవేటు యాజమాన్యంలో మీడియా ఏకీకరణ యొక్క భయంకరమైన ధోరణిని ఆమె ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఇది తరచుగా అట్టడుగు స్వరాలను నిశ్శబ్దం చేస్తోందంటూ ఆవేదన వెలిబుచ్చారు.

అసమ్మతి రచయితలు, మేధావులను 'అర్బన్ నక్సల్స్' లేదా 'జాతి వ్యతిరేకులు' అని ముద్ర వేసే సమస్యాత్మక ధోరణిని కూడా డాక్టర్ కందసామి ప్రస్తావించారు. కార్పొరేట్ అభివృద్ధి, వనరుల దోపిడీపై రాజ్యం దృష్టి సారించడాన్ని ఆమె విమర్శించారు. భిన్నాభిప్రాయాలకు సమాజం ఎలా విలువ ఇస్తుందో పునఃపరిశీలన చేయాలని పిలుపునిచ్చారు.

గీతం ఆంగ్ల అధ్యాపకుడు డాక్టర్ సయంతన్ మండల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం చివరన డాక్టర్ కందసామి తన పదునైన పద్యం 'రేపు ఎవరో మిమ్మల్ని అరెస్టు చేస్తారు' ఆమె ప్రసంగంలోని అంశాలను లోతుగా ప్రతిధ్వనింపజేసింది. సమాజంలో విమర్శనాత్మక ఆలోచనను పెంపొందించడంలో ఇటువంటి చర్చల ప్రాముఖ్యత ఉందంటూ డాక్టర్ శ్రుతీష్ చేసిన వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఇందులో పాల్గొన్నవారు మానవ హక్కులు, భిన్నాభిప్రాయాల ఆవశ్యకత, ప్రజా సంభాషణను రూపొందించడంలో మీడియా పాత్ర గురించి అవగాహనను పునరుద్ధరించుకున్నారు.



## ఇబ్రహీంపట్నం ఏఎంసీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 14 వాయిస్ టుడే: వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక మండలి ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం శనివారం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. చైర్మన్ గా కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్గా మంకాల కరుణాకర్, మిగత పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్, పాలక మండలి సభ్యులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని ఎల్లప్పుడూ రైతుల శ్రేయస్సు కోసం పాటుపడడం జరుగుతుందని, ఏక కాలంలో 2లక్షల ఋణ మాఫీ చేసిన ఘనత మన ప్రభుత్వానికి దక్కిందన్నారు. కొత్తగా పదవులు పొందిన పాలకవర్గం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి పాటు పడాలని కోరారు. నూతనంగా ఏర్పడిన పాలకమండలితో కలిసి రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే మల్ రెడ్డికి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, డిసిసిబి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి, ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్ చైర్మన్ చిలుక మధు సూదన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, రైతులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## నిరుపేదలు ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

### పీఏసీ చైర్మన్‌బీ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, డిసెంబర్ 14(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాకు చెందిన విరేశంకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2,50 లు మంజూరయ్యాయని పీఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసీ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కు సహకారం అందించిన బాధిత కుటుంబ సభ్యులు అరికెపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ విద్యార్థులు తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలి

### కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు




శేరిలింగంపల్లి : డిసెంబర్ 14(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణా మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ బాయ్స్ 1 మరియు జూనియర్ కాలేజి క్యాంపస్ లో జరిగిన విద్యార్థులకు నూతన కామన్ డైట్ ప్లాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల రెవిన్యూ అధికారి లాల్ సింగ్ మరియు ఆర్ ఐ భానుచందర్ తో కలసి ముఖ్య అతిథిగా హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ బాలానగర్ లోని విద్యార్థులకు కామన్ మీల్ డైట్ ప్లాన్ ను 40% మరియు కాస్మెటిక్స్ సంభందించి 200% పెంచటం చాలా సంతోషకరమని, అలానే విద్యార్థులందరూ ఈ సదుపాయాలను ఉపయోగించుకుంటూ బాగా చదువుకుని, తల్లిదండ్రులకు మరియు టీచర్లకు మంచి పేరు తేవాలని అలానే మంచి ర్యాంకులు సాధించిన జీవితంలో మంచి ఉన్నత స్థితిలోకి వెళ్ళి నలుగురికీ సహాయపడాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులతో కలసి సహపంతి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ వారి సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో లాల్ సింగ్ మరియు ఆర్ఐ భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## గురునాథం చెరువు పునర్జీవనంలో సుందరీకరించి పునరుద్ధరిస్తాం

### కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి, డిసెంబర్ 14(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని గురునాథం చెరువు సుందరికరణలో భాగంగా కంపెనీ వారి సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టిన చెరువు పునర్జీవనంలో భాగంగా సుందరికరణ, పునరుద్ధరణ పనులను స్థానిక నాయకులతో కలసి డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ గారు మాట్లాడుతూ గురునాథం చెరువు కు శాశ్వత పరిష్కారం దిశగా అభివృద్ధి చేపట్టడం జరిగినదని, మురికి కూపంలాంటి చెరువు స్వచ్ఛమైన మంచి నీరు చేరువుగా తీర్చిదిద్దాడమే ధ్యేయంగా పని చేసి నిరూపిస్తామన్నారు. చెరువు పునర్జీవనం తరువాత చెరువు కట్ట చుట్టూ చెట్లు పెంచి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని, పీఏసీ ఛైర్మెన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో ఎస్ సీఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టేందుకు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టడం జరుగుతుందని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, చెరువు సుందరికరణ, అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియజేయడం జరిగినది, చెరువు చుట్టుపక్కల కాలనీ వాసులు, ప్రజలు చెరువును సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత యుతంగా సామాజిక బాధ్యతో సంరక్షించుకోవలని, చెరువుల పరిరక్షణ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లోకేష్ , రమేష్, అనిల్ , రాజేష్ , సుధాకర్ , కె ఏస్ బాబు, నాగరాజు తదిరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ప్రజాపాలన విజయోత్సవాలు

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్‌పల్లి, డిసెంబర్ 14(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ ముగింపు కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలు కార్యకర్తల్లో గొప్ప ఉత్సాహాన్ని నింపాయి. రాష్ట్ర ప్రభుత్వ నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం శుక్రవారం రాత్రి మూసాపేట లోని రాయల్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణను ఎవరు ఉల్లంఘించినా అవినీతికి పాల్పడినా వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. అందరూ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కూకట్ పల్లిలో స్థానిక నాయకత్వం బలంగా ఉందని అందరూ సహకరించాలని సూచించారు. కూకట్పాల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. సీఎం రేవంత్ అమలు చేసిన రైతు రుణమాఫీతో పాటు సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియచెప్పడంలో కొంత వెనుకబడ్డామని ఇకనుంచి అలా జరగదని ప్రతి కార్యక్రమాన్ని ప్రతిగడపకు తీసుకెళ్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు నియోజకవర్గంలో 4,500 ఇందిరమ్మ ఇళ్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. అర్హులైన లబ్ధిదారులకు వీటిని త్వరలోనే కేటాయిస్తామన్నారు. రానున్న కార్పొరేషన్ పంచాయతీ ఎన్నికల్లో తాము ఘన విజయం సాధించబోతున్నామని రమేష్ ఆశాభావం వ్యక్తం కార్యకర్తలు రాహుల్ గాంధీ జిందాబాద్ రేవంత్ రెడ్డి జిందాబాద్ కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు సత్యం శ్రీరంగం, మాజీ అధ్యక్షులు సేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి,బ్లాక్ అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మరియు అధ్యక్షురాలు, మైనారిటీ నాయకులు యూత్ నాయకులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




## విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు: ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల పాఠశాలలో ఏర్పాటు చేసిన నూతన డైట్ మెనూ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అనంతరం మొట్టమొదటిసారి కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. ప్రభుత్వం ఆశించిన విధంగా ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యను అభ్యసించాలని కోరారు. ప్రతి ఏటా ఒక్కో విద్యార్థిపై లక్ష రూపాయల పైగా ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా గురుకుల పాఠశాలను ప్రభుత్వం బలోపేతం చేస్తూందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవూజ, పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్ చెరు పట్టణంలో సమాజ సేవ పట్ల నిత్యం తమదైన శైలిలో నిర్వహిస్తున్నటువంటి MDR ఫౌండేషన్ ఈరోజు ఇంకో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. బీరంగూడ పరిసరాలలో ఇరుగు పొరుగువారు ఇచ్చే ఆహారాన్ని తింటూ జీవనం సాగించే మోహన్ (సుమారు 65సం) వ్యక్తి కిందపడి ఉండడాన్ని గమనించిన కొంతమంది పోలీసులకు సమాచారం అందించగా, అతని గురించి విచారించగా, అతనికి సంబంధించిన వివరాలు ఏమీ తెలియకపోవడంతో, పోలీసులు పోస్టుమార్టం నిర్వహించిన తర్వాత MDR ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతక్రియలు నిర్వహించారు.



## విజయవంతంగా ముగిసిన "మిల్లెట్ షెఫ్ ట్రైనింగ్"

అంబర్ పేట:- డిసెంబర్ 14: ( వాయిస్ టూ డే): సయోధ్య స్వచ్ఛంద సంస్థ వారు నెల రోజులపాటు నిర్వహించిన "మిల్లెట్ షెఫ్ ట్రైనింగ్" ప్రోగ్రాం శనివారం నాడు 19 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేయడంతో విజయవంతంగా ముగిసింది. అంబర్పేట్ లో జరిగిన ఈ కార్యక్రమానికి వివాహ భోజనంబు రెస్టారెంట్ షెఫ్ యాదగిరి, కార్పొరేటర్ దూసరి లావణ్య గారు, శ్రీనివాస్ గౌడ్ గారు, డిపిఓ రజిత, లంకబస్తీ లీడర్లు రాచకట్ల దేవేందర్, పూస వసంత, సిమిస్ కేఫే నుంచి సిమీ, సయోధ్య సెక్రటరీ వేములపాటి మృదుల, తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా షెఫ్ యాదగిరి 19 మంది హెూం చఫ్స్ కి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డిపిఓ రజిత రుచిగా వంట చేయడమే కాదు, పరిశుభ్రతను క్వాలిటీని కూడా మెయింటైన్ చేస్తూ పనిచేయాలని చెప్పారు. మృదుల మాట్లాడుతూ సయోధ్య వారు ఏడాది వంద మంది ఆడవారికి నైపుణ్యాలతో పాటు మంచి ఉద్యోగాలు కూడా ఇప్పించాలని కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



## ఉప్పరిగూడ పిఎసిఎస్ రైస్ మిల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 14 వాయిస్ టుడే: ఉప్పరిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతనంగా నిర్మించిన రైస్ మిల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. ఇబ్రహీంపట్నం ఉప్పరిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఎద్దుల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం, సీతారాంపేట్ గ్రామ రెవెన్యూ పరిధిలో నూతనంగా నిర్మించిన 03, 04 టన్నుల ప్యాడి కెపాసిటీ రైస్ మిల్లును ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తుందని అన్నారు. ఉప్పరిగూడ పిఎసిఎస్ బ్యాంక్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రాంత రైతులకు అందుబాటులో ఉండేలా రైస్ మిల్లును నిర్మించడం జరిగిందని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని తీసుకొని వచ్చి మిల్లును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతుల కోసం ప్రత్యేకంగా భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురు నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి, ఉప్పరిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో బోసుపల్లి గణేష్, పాలకవర్గం సభ్యులు, రాష్ట్ర నాయకులు జిల్లానాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేట జిల్లాలోని రామంచ గ్రామానికి చెందిన మ్యాడ సత్యనారాయణ అకస్మిక మృతి.. అనంతరం ద్వాదశదినకర్మలో భాగంగా ధర్మపురి గోదావరి నదిలో అస్తికలు కలిపిన అనంతరం గోమాతకు పూజ చేస్తున్న మృతుడి అల్లుడు కూతురు శ్రీశైలం సత్యలక్ష్మి దంపతుల దృశ్యం.

– భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)

## సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు సంఘీభావం తెలిపిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి




కరీంనగర్ డిసెంబర్ 14(వాయిస్ టుడే)సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కరీంనగర్ –అదిలాబాద్ –నిజామాబాద్ –మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు ..శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రం లో కలెక్టరేట్ వద్ద గత కొన్ని రోజులు తమ డిమాండ్లు పరిష్కరించాలని చేపట్టిన సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు రేవంత్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని. ఎవరు ఆందోళన పడొద్దని. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టు కుంటుందని , ఉద్యోగులందరికి న్యాయం జరిగే విధంగావారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు..

## భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షులుగా పసుల శ్రవణ్, కార్యదర్శిగా తొర్తి శ్రీనివాస్**





కరీంనగర్ డిసెంబర్ 14(వాయిస్ టుడే)భారత్ మజ్దూర్ సంఘ్ కరీంనగర్ జిల్లా నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు.. శనివారం రోజున బిఎమ్ఎస్ కరీంనగర్ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా లో అసంఘటిత రంగ కార్మికుల సంఖ్య అధికంగా ఉంటుందని, ప్రతి కార్మికునికి బిఎంఎస్ నాయకులు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. అనంతరం ప్రస్తుత జిల్లా కార్యవర్గం ను రద్దు చేస్తూ, నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాఅధ్యక్షులు పసుల శ్రవణ్ ,ఉపాధ్యక్షులుగా నోముల ప్రసాద్ ,గోవిందుల సతీష్ నక్క అరుణ్ కుమార్, ఎం రమణయ్య , జిల్లా కార్యదర్శి గా తొర్తి శ్రీనివాస్ , సహాయ కార్యదర్శులుగా రామాంజనేయులు దేవరనేని మహేందర్ రావు, తాటికొండ తిరుపతి కర్ణకంటి సత్యం ,కోశాధికారి పోతరవేణ కుమార్ యాదవ్ ,కార్యాలయ కార్యదర్శి మాడిశెట్టి సునీల్

సభ్యులు గా టి శివ రామ కృష్ణ, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ లతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బిఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు సుధీర్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, బీడీ మజ్దూర్ మహా సంఘ్ రాష్ట్ర కార్యదర్శి సిపివేరు కిష్టయ్య, బీడీ మజ్దూర్ మహా సంఘ్ జిల్లా కార్యదర్శి రేణికుంట శంకర్, కంది కొండాల్ రెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.




## అయినవోలు మల్లన్న జాతర ఉత్సవాలలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

వాయిస్ టుడే : ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్: 14 కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శ్రీ అయినవోలు మల్లన్న జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా శనివారం రోజున నిర్వహించిన కార్యక్రమాలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బోరిగం రాజు ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి మల్లన్న భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న మేయర్ తోటకూర అజయ్ యాదవ్





## డైట్,కాస్మోటిక్ చార్జీల పెంపుపై హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు

వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 14 బోడుప్పల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం మేడ్చల్ జిల్లా మల్లాపూర్ లోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహన్ని బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మున్సిపల్ కమిషనర్ రామలింగం తో కలిసి తనిఖీ చేశారు.నూతన మెనూను అవిష్కరించారు. అనంతరం వసతి గృహాల పరిసరాలను,మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.వారు అందిస్తున్న ఆహారం,వసతిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ సంధర్భంగా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు,రెసిడెన్షియల్ స్కూళ్ళు, పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనం,అల్పాహారం కలుషితం కాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వార్డెన్ కు సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు.భోజనం వండడానికి ముందే ప్రతీ రోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని,నాసిరకం,నాణ్యతా లేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వార్డెన్ రవిందర్,కార్పోరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.




## విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయలను ఉపాధ్యాయుల పరిశీలించాలి

**డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమం ప్రారంభించిన మేయర్ అమర్ సింగ్**



వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 14 మేడిపల్లి : పీర్జాదిగూడ నగరపాలకసంస్థ మేయర్ అమర్ సింగ్ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ & జూనియర్ కాలేజ్ ఆహ్వానం మేరకు బండి కన్వెన్షన్ వద్ద జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మేయర్ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను వారికి కల్పిస్తున్న మౌలిక సౌకర్యాలను క్షేత్ర స్థాయిలో ఉపాధ్యాయులతో కలిసి పరిశీలించారు.తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ పరిసరాలు,శుభ్రతను పరిశీలించిన అనంతరం,మేయర్ విద్యార్థులతో మాట్లాడారు. మేయర్ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు అందే సౌకర్యాల ప్రమాణాలు పాటించేలా,పఠన శక్తి,సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి అనంత్ రెడ్డి,సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి మరియు సాంబిరెడ్డి,భరత్ కుమార్,శశీ మోహన్ గుప్తా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ & జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, స్టాఫ్ మెంబెర్స్ విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శస్త్ర చికిత్సలు



కరీంనగర్ డిసెంబర్ 14(వాయిస్ టుడే)లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి , లయన్ చింతల కిషన్ పటేల్, జోన్ చైర్ పర్సన్ లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ ఆధ్వర్యంలో రేకుర్తిలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపెల్లి పెద్దలచ్చుమ్మ, తాళ్లపెల్లి చిన్నలచ్చుమ్మ, కరీంనగర్ పట్టణం హనుమాన్ నగర్ కు చెందిన కేతిరెడ్డి సరోజన, హౌసింగ్ బోర్డ్ కాలనీ వీరబ్రహ్మేంద్ర వృద్ర ఆశ్రమం కు చెందిన పి శ్యామ్ సుందర్, సత్యనారాయణ, బి.అంబవ్వ, వి. మల్లవ్వ, పెద్ది నరసమ్మ, గంగాధర్, నారాయణ లకు రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్, ట్రస్ట్ మెంబర్ ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సహకారంతో ఇప్పటివరకు 145 ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి, పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో కాటం వెంకటరమణారెడ్డి, ఆస్పత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్, జగన్ వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింప చేయాలి

**తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం**

తొర్రూరు, డిసెంబర్ 14 వాయిస్ టుడే :మానుకోట డివిజన్ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజరాల నాగరాజు, గుడిబోయిన గోపికృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా వేతనాలు పొందుతున్న ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింపజేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కురవి మండల అధ్యక్షులు లునావత్ మాంజి మొదలగు వారు పాల్గొన్నారు.

# తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు

**విద్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి**

**విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని డైట్ చార్జీలు పెంచిన సీఎం రేవంత్ రెడ్డి**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**




గంగాధర, డిసెంబర్ 14( వాయిస్ టుడే): దేశ భవిష్యత్తు తరగతిలోనే ప్రారంభమవుతుంది, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకుంటూ భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలి అని చొప్పదండి ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం మధురానగర్ పాఠశాలలో జరిగిన పరెంట్ టీచర్ మీటింగ్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్ఏ సత్యం మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎవరు ఊహించని విధంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం 40% డైట్ చార్జీలను పెంచింది. 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు 950 నుండి 1,350 రూపాయలకు, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు 1,100 నుండి 1,740 రూపాయలకు, ఇంటర్మీడియట్ నుండి పీజీ వరకు చదువుతున్న విద్యార్థుల గతంలో 1500 ఉంటే 2,100 వరకు డైట్ చార్జీలను ప్రభుత్వం పెంచింది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్య, పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుంది.గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసింది. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 ఏళ్లలో ఆచరించి చూపించలేకపోయారు. రానున్న రోజుల్లో విద్యావ్యవస్థలో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ గా నిలవబోతోంది. విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేట్ స్కూల్ లను ప్రారంభించుకోబోతున్నాం. వచ్చే విద్యా సంవత్సరంలో చొప్పదండి నియోజకవర్గం లో కూడా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ప్రారంభిస్తాం. ఉన్నత విద్యలు చదివి ఉపాధి కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత కోసం రాష్ట్రంలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లు ప్రారంభించుకోబోతున్నాము. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడం కోసం స్పోర్ట్స్ యూనివర్సిటీ ని కూడా ప్రారంభించుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేస్తాం.అధికారులు విద్యార్థులను సొంత బిడ్డల్లా కంటికి రెప్పలా కాపాడుకుంటూ, అభ్యున్నతికి కృషి చేయాలి అన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత శాఖ అధికారులు, పాఠశాల ప్రిన్సిపల్ పైన చర్యలు తీసుకుంటాము.పాఠశాలల్లో ఉన్న సమస్యలను తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తాము అన్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకే కామన్ డైట్ కార్యక్రమం అమలు

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 14: విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకే కామన్ డైట్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. శనివారం నాడు నగరంలోని ఉర్సు ప్రాంతంలో గల మహాత్మా జ్యోతిభా పూలే బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన కామన్ డైట్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులతో కలియతిరిగి అన్ని తరగతులను పరిసరాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. నూతన కామన్ డైట్ మెనూ, హ్యాండ్ బుక్ ను కలెక్టర్ ఆవిష్కరించిన అనంతరం విద్యార్థులతో కలిసి ఆమె భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని, విద్యార్థులు ఇష్టపడి చదివి భారత పౌరులుగా ఎదగాలని తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.




డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మెటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురకు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు కలెక్టర్ తెలిపారు. గురుకులాలకు గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టడం జరిగిందని, నాణ్యత కూడిన వస్తువులు సరకులు మాత్రమే పంపిణీ జరగాలని, నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. పాఠశాలతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఖచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తూ రిజిస్టర్ నమోదు చేయాలన్నారు. రోజువారి భోజనం బాగుందా లేదా అని విద్యార్థుల కమిటీ ద్వారా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆమె ఆదేశించారు. కార్యక్రమం అంతకుముందు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, తాసిల్దార్ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## డైట్ చార్జీల పెంపు చారిత్రాత్మకం

తొర్రూరు, డిసెంబర్ 14 వాయిస్ టుడే : వసతి గృహాల్లో ని విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం చారిత్రాత్మకమని వ్యవసాయ శాఖ ఏడిఏ విజయ్ చందర్, డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ వినోద్ కుమార్‌లు అన్నారు. వసతి గృహాల్లో డైట్ చార్జీలు 40 శాతం పెంచడాన్ని హర్షిస్తూ శనివారం డివిజన్ కేంద్రంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో సంబరాలు నిర్వహించారు. కామన్ డైట్ బ్యానర్ ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మైనార్టీ పాఠశాల ప్రిన్సిపాల్ పసునూరి వనజ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ .... రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల్లో మౌలిక సౌకర్యాల కల్పన, నాణ్యమైన భోజనం అందించేందుకు కృషి చేస్తుందన్నారు. 40 శాతం మేర డైట్ చార్జీలు పెంచడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు వీలు కలిగిందన్నారు. డైట్ చార్జీల పెంపుతో విద్యార్థులు బాగా చదువుకునే అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 7.65 లక్షల మంది విద్యార్థులకు మేలు జరిగిందన్నారు. విద్యార్థులకు పోషకాహార లోపం అధిగమించేందుకు డైట్ చార్జీల పెంపు దోహదపడిందన్నారు.



## కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీరెడ్డి

తొర్రూరు, డిసెంబర్ 14 వాయిస్ టుడే : తొర్రూరు వంటి ప్రాంతాలలో అందుబాటులో ఉన్న కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కోరారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ గణేష్ స్కానింగ్,డయాగ్నోస్టిక్స్ దంత వైద్యశాల హాస్పిటల్ ను శనివారం డిఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తొర్రూరు డివిజన్ కేంద్రంలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,తొర్రూరు డివిజన్ చుట్టూ పరిసరాల ప్రాంత ప్రజలు సుధీర ప్రాంతాలకు వెళ్లకుండా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అందుబాటులో స్కానింగ్, డయాగ్నొస్టిక్ మరియు దంత వైద్య సేవలు ప్రారంభించడం అభినందనీయమన్నారు.కోవిడ్ లాంటి విపత్తుల పరిస్థితులలో వైద్యుల పాత్ర చాలా గొప్పదన్నారని,వైద్య సేవలు పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని హాస్పిటల్ నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నూతన హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ తేజావత్ గణేష్,డాక్టర్ భూక్య స్పందన, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,డాక్టర్ కిరణ్ నాయక్,తేజావత్ జమ్మి దస్రు నాయక్,నాయకులు నరేందర్ రెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,మెరుగు మల్లేశం గౌడ్,తూనం శ్రావణ్ కుమార్,బిక్షం గౌడ్,బానోత్ ప్రవీణ్, రాంబాబు,చంటి తదితరులు పాల్గొన్నారు.ం




## నేడు వైభవలక్ష్మి షాపింగ్ మాల్ ప్రారంభం

### - ప్రారంభించనున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
### - పాల్గొననున్న పలువురు ప్రజాప్రతినిధులు

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 14: నగరంలోని వరంగల్ జె.పి. యన్ రోడ్ లో వైభవలక్ష్మి షాపింగ్ మాల్ ను ఆదివారం ఉదయం ఘనంగా ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా షాపింగ్ మాల్ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ (సీతక్క), ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్



రెడ్డి, కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజ్, దొంతి మాధవరెడ్డి, శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ సారయ్య, మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్ గందే కల్పన నవీన్ కుమార్ తదితరులు ప్రారంభోత్సవంలో పాల్గొననున్నట్లు తెలిపారు. సరికొత్త సాంప్రదాయ వస్త్రాలతో సకుటుంబ సమేతంగా విచ్చేసి షాపింగ్ చేసే విధంగా సిల్క్స్, టెక్స్ టైల్స్, మెన్స్, ఉమెన్స్, ఎత్నిక్స్ మరియు కిడ్స్ వేర్ లతో ప్రత్యేక డిస్కౌంట్ లను అందిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రారంభోత్సవ ఆఫర్ కింద పదివేల రూపాయల కొనుగోలు పై బంగారు నాణెం ఉచితంగా అందిస్తున్నామని, స్టూడెంట్స్ కోసం పది శాతం స్పెషల్ డిస్కౌంట్ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్లు వర్రీ లలిత్, ప్రదీప్ కుమార్ బజాజ్, సూరజ్ సరడ, పి. రిషిత పాల్గొన్నారు.

## విద్యార్థినిలతో సహపంక్తి భోజనం చేసిన నగర మేయర్ గుండు సుధారాణి



వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 14: గ్రేటర్ వరంగల్ 42,వ డివిజన్ రంగశాయిపేట బైపాస్ రోడ్డు లోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో “ఏకరీతి ఆహార ప్రణాళిక ప్రారంభ” కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రేటర్ వరంగల్ నగర మేయర్, మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి గౌరవ అతిథి 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా వరంగల్ డిఈఓ జ్ఞానేశ్వర్, డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ ధనరాజు,మల్టీజోన్ 1 జోనల్ ఆఫీసర్ అలివేలు, కళాశాల ప్రిన్సిపల్ డా. వి.రాధిక , వైస్ ప్రిన్సిపల్ డా యం.మమత మరియు అధ్యాపకబృందం, విద్యార్థినీలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతో పాటు అన్ని రంగాలలో ముందుకు రావాలన్నారు.

అంతర్ విశ్వవిద్యాలయ సౌత్ ఇండియా చెస్ టోర్నమెంట్ లో ఎంపికైన విద్యార్థిని నీ అభినందిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కొరకు మహిళాభివృద్ధికొరకు ఎంతో కృషిచేస్తున్నారని ఆమె తెలిపారు. కళాశాలలో ఉన్న జిమ్ యోగా సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. కళాశాల లోని వంటగది మరియు ఇతర పరిసరాలను తనిఖీ చేసారు. విద్యార్థినిలు మరియు తల్లిదండ్రులతో పాటు సహపంక్తి భోజనం చేసారు. డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలన్నారు. డీఈఓ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ అన్ని విద్యాలయాలలో సౌకర్యాల గురించి, ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళ గూరించి వివరిస్తూ విద్యా ఆవశ్యకతను తెలియజేస్తూ విద్యార్థులు ఫోన్ లకు బానిసలు కాకూడదని సూచన చేసారు. డి డి అడల్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ధనరాజ్ మాట్లాడుతూ గురుకులాల ద్వారా విద్యతో పాటు మంచి సౌకర్యాలు లభిస్తున్నాయని తెలిపారు. మల్టీజోన్ వన్ జోనల్ ఆఫీసర్ అలివేలు మాట్లాడుతూ విద్యార్థినీలు డిగ్రీ కళాశాలలను ఉపయోగించుకోవాలనీ ఉన్నత చదువులు చదవడానికి తల్లిదండ్రులు ప్రోత్సహించాలనీ చిన్న వయసులో వివాహం చేయకూడదనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులకి ఆటలపోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేసారు.

## దళిత మహిళ కూలి నీ కులం పేరుతో దూషిస్తూ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్



వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 14: దళిత మహిళ కూలి నీ కులం పేరుతో దూషించి అవమానపరిచిన గోనె కరుణాకర్ గోనె సుమలతల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వరంగల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం నాడు గీసుకొండలో తన కార్యాలయంలో ఒక పత్రిక ప్రకటన ద్వారా అయన మాట్లాడుతూ వరంగల్ నగరం లోనీ చింతల్ కు చెందిన దళిత మహిళ రేణిగుంట్ల సుమలత కూలి పని కోసం గంగదేవిపల్లి లోని గోనె రమణయ్య వ్యయసాయ భూమి లో పనులను చేయడానికి గాను వెళ్లగా అతని తమ్ముడు గోనె కరుణాకర్ అతని భార్య గోనె సుమలత, రేణి కుంట్ల సుమలతను ఆకారణంగా కులం పేరుతో దుషిస్తూ మాదిగ దాన అని దుర్భాషలాడుతూ ఆమె పై దాడి చేసి కొట్టిన వారిద్దరి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వరంగల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ మరియు అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

స్థానిక గీసుకొండ పోలీస్ స్టేషన్ లో ఈనెల తొమ్మిదో తేదీన బాధితురాలు ఫిర్యాదు చేయడం జరిగిందనీ,విచారణ పేరుతో పోలీస్ అధికారులు ఈ కేసును పక్కదారి పట్టించ కుండా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా పేద దళిత మహిళకు న్యాయం చేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పగడ్బందీగా అమలుపరిచి నిందితులను కఠినంగా శిక్షించాలని అయన డిమాండ్ చేశారు. వారి అన్నదమ్ముల మధ్య భూతగాదాలు గొడవల మధ్య ఒక దళిత మహిళను కులం పేరుతో దూషించి దాడి చేసి అవమానపరిచిన గోనె కరుణాకర్ మరియు అతని భార్య సుమలతపై అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని,ఈ సంఘటన పై పోలీస్ అధికారులు సమగ్ర విచారణ జరిపి దళిత మహిళకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి కేసులో సాక్షులను కరుణాకర్ అతని భార్య బెదిరిస్తున్నట్లు సాక్షులపై ఎలాంటి కక్ష సాధింపు చర్యలు బెదిరింపులు చేయకుండా కరుణాకర్ దంపతులను కఠినంగా శిక్షించాలని అయన డిమాండ్ చేశారు.

# రంగశాయి పేటలో హోరెత్తించిన అయ్యప్ప నగర సంకీర్తన..

## - రిషి ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వాములకు అల్పాహారం



వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 14: వరంగల్ నగరంలోని రంగశాయిపేటలో శనివారం అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన హోరెత్తించింది. రంగశాయిపేటలోని మహంకాళి ఆలయం వద్ద ప్రారంభమైన నగర సంకీర్తన శోభాయాత్ర రంగశాయిపేట, శంభునిపేట ప్రాంతాలలోని పురవీధులలో కొనసాగింది. శోభాయాత్రలో భాగంగా అయ్యప్ప మాలధారులు సంకీర్తనలతోపాటు నృత్యాలతో అలరించారు. అంతకముందు ప్రత్యేక వాహనంపై అయ్యప్ప స్వామి విగ్రహాన్ని అలంకరించారు. భక్తులు మంగళహారతులతో అయ్యప్ప స్వామికి హారతులు పట్టారు . స్వాములు భక్తి శ్రద్ధలతో స్వామి తిత్తర తొం తొం.. అయ్యప్ప తిత్తర తొం తొం... , విఠలా విఠలా అంటూ స్వాములు ఉత్సాహంతో చిందులేశారు. అనంతరం కొల్లూరి రిషీనంద్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ కొల్లూరి యోగానంద్ ఆధ్వర్యంలో జనతా పరపతి సంఘం కుటీరంలో అయ్యప్ప స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

భక్తులకు ప్రసాద వితరణ వేశారు నగరంలో అత్యంత విశిష్ట కలిగినటువంటి అయ్యప్ప మహా పడిపూజను సోమవారం రంగసాయిపేటలోని వీరన్న స్వామి ఆలయంలో నిర్వహించనున్నారు అందుకు తగిన ఏర్పాట్లను చేస్తున్నట్లు అయ్యప్ప సేవా సమితి బాధ్యులు కొల్లూరు యోగానంద్ గురుస్వామి తెలిపారు. శబరిమలైని తలపించేలా అయ్యప్పస్వామి పడిపూజను నిర్వహిస్తున్నామన్నారు. ఈ అయ్యప్ప నగర సంకీర్తనలో రంగా సాయిపేట అయ్యప్ప సేవా పరపతి సంఘం అధ్యక్షులు కొల్లూరు యోగానంద్, కత్తి ఎల్లాగౌడ్, బజ్జూరి వీరేశం, అనుమాండ్ల రమేష్, గండ్రాతి కుమార్, దామర కొండ కరుణాకర్, పాల రంజిత్, కొండ్రెడ్డి నవీన్ రెడ్డి, కుంట శ్రీధర్, అడుప వేణు, కంచ మల్లయ్య, శాంకేసి శ్రీనివాస్ మూర్తి, బజ్జూరి ప్రభాకర్, సుధాకర్, దయాకర్, బొల్లెపల్లి సుదర్శన్, రాజశేఖర్, పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం, 15 డిసెంబరు 2024



## ట్రైబల్ వెల్ఫేర్ మరియు ఎస్సీ హాస్టల్‌ని సందర్శించిన ఎంపీడీఓ

ముదిగొండ మండలం డిసెంబర్ 14 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని వల్లభి గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ మరియు ఎస్సీ హాస్టల్ వెరిఫికేషన్ కొరకు ఎంపీడీవో తో పాటు, హెడ్ మాస్టర్ శివాజీ, హాస్టల్ వార్డెన్ తోపాటు తల్లీ తండ్రులతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ శ్రీధర్ స్వామి మాట్లాడుతూ పేరెంట్స్ మీటింగ్లో 65 మంది పిల్లల పేరెంట్స్ కి గాను 60 మంది పిల్లల పేరెంట్స్ హాజరయ్యారని మనం ఎంత చేసినా, ఎంత సంపాదించినా కూలికి వెళ్లిన రైతు పని చేసినా పిల్లల కోసమేనని పిల్లలు ఏ విధంగా హాస్టల్లో ఉంటున్నారు వారి యోగక్షేమాలు, బాగోగులు తెలుసుకోవడానికి ప్రతి తల్లీ తండ్రీ విధిగా ఆ హాస్టల్ ను సందర్శించి వారి పిల్లల బాగోగులు తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందని, ఆ పనిని మన ప్రభుత్వము రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కామన్ డైట్ ప్లాన్ లో భాగంగా మీనవోలులో ఉన్న ఈ హాస్టల్లో కూడా దానిని పాటించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.



## బలమైన ఆహారం తింటేనే పిల్లలు శారీరక, మానసికంగా ఎదుగుతారు..

**పోలీస్ కమీషనర్ సునీల్ దత్**

ఖమ్మం, డిసెంబర్–14 ( వాయిస్ టుడే ) బలమైన ఆహారం తింటేనే పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎదుగుతారని పోలీస్ కమీషనర్ సునీల్ దత్ అన్నారు. శనివారం ఖమ్మం అర్బన్ మండలం గొల్లగూడెం రోడ్ లోని తెలంగాణ మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కామన్ డైట్ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఆహార పదార్థాలు, కూరగాయలు, పచ్చళ్ళు, సరుకులను పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి పిల్లల సౌకర్యాలను అదే విధంగా విద్యా బోధన గురించి సిపి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, అనవసరమైన ఫోన్ కాల్స్, మెసేజ్ లింకులు ఓపెన్ చేయకూడదని, మన ఫోన్, బ్యాంక్ అకౌంట్ సైబర్ నేరుగాళ్ళకి చిక్కుతుందని దాని ద్వారా మన అకౌంట్ లో వచ్చే డబ్బులు పోతాయని అన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు నిరంతరం 24%ఇ%7 రోజులు మీ సేవలో ఉంటారని, ఎవరికైనా ఆపద కలిగితే డయల్ 100, సైబర్ నేరాలకు1930 కు ఫోన్ చేయాలని సిపి తెలిపారు.మాదకద్రవాల వాడకం వలన జరిగి నష్టాలను గురించి వివరిస్తూ, భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల జోలికి వెళ్లకూడదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ మహిళా స్కూల్, కాలేజీ రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ సీతామాలక్ష్మి, అర్బన్ సీఐ భాను ప్రకాష్, ఉపాధ్యాయులు, ఆర్ఐ వహీద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు

ఖమ్మం ,డిసెంబర్ 14 ( వాయిస్ టుడే ): స్థానిక ఖమ్మం తెలుగుదేశం జిల్లా పార్టీ కార్యాలయంలో ఈరోజు ఉదయం కేతినేని హరిష్ చంద్ర ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్లమెంట్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో శనివారం నాడు శతజయంతితెలుగుజాతి గుండెచప్పుడు శ్రీ నందమూరి తారక రామారావు సినీ వారసత్వానికి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విశ్వ విఖ్యాత నట సార్వభౌమ పద్మశ్రీ డా. శ్రీ నందమూరి తారక రామారావు అపూర్వ సినీ ప్రయాణాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం వేడుకలు తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ పులిపాటి ప్రసాద్ విచ్చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు తదనంతరము కేకును కట్ చేసి సీనియర్ టి.డి.పి నాయకులుకార్యకర్తలకు ఈసందర్భంగా సన్మానించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీ రామారావు చేసిన సేవలను గుర్తుతెచ్చుకొని అభినందించినారు రెండు రూపాయల కిలోబియ్యం పథకాన్ని ఆరోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రవేశపెట్టిన మొట్టమొదటి ఘనత ఎన్టీ రామారావుకి దక్కుతుందని అన్నారు. ఈ పథకాన్ని ఇప్పటికీ ఏ ప్రభుత్వం వచ్చినా దాన్ని కొనసాగింపు చేస్తున్నారని ఏ ప్రభుత్వమువచ్చిన తీయటానికి సహాశించ టం లేదు అని అన్నారు. ఆరోజు ఎన్టీఆర్ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళుఅని పేద ప్రజలకు సేవ చేయడానికి నేను రాజకీయాలకు వచ్చానని ఆరోజు ఎన్టీరామారావు అన్న మాటలను ఈరోజు నేతలు గుర్తు తెచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో మందడపు సుధాకర్, హనుమంతు రెడ్డి,కుతుంబక కృష్ణ ప్రసాద్, జహీరా బేగం, నాగండ్ల లక్ష్మణ్, నారాయణ రావు, పృధ్వి, జయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు

## పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



ఖమ్మం, డిసెంబర్ 14: ( వాయిస్ టుడే ): రాష్ట్రంలో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.శనివారం ఉప ముఖ్యమంత్రి, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి మధిర నియోజకవర్గం బోనకల్ లోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బ్యాండ్ మేళాలు, వాయిద్యాలు వాయిస్తూ జిల్లా అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పూలు జల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు.

ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని డిప్యూటీ సీఎం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, మానవ వనరులే రాష్ట్రంలో బలమైన వనరులని, వీరి అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి ఆధారపడి ఉందని అన్నారు. రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి విద్యార్థులపై ఆధారపడి ఉందని, విద్యార్థులు బలమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యవంతంగా ఎదిగే దిశగా ప్రజా ప్రభుత్వం ఆలోచించి చర్యలు తీసుకున్నదని అన్నారు.

ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృఢ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి, నూతన డైట్ ప్రవేశ పెట్టామని అన్నారు. ప్రభుత్వం తమ కోసం ఉందనే నమ్మకం చదివే పిల్లలకు, తల్లిదండ్రులకు కలగాలని ఉద్దేశంతో కామన్ డైట్ లంచ్ కార్యక్రమం చేపట్టామని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.

పిల్లలు బాగా చదువుకొని విజయం సాధించాలని, విద్యార్థులు విజయం సాధిస్తే ప్రభుత్వం చాలా సంతోష పడుతుందని అన్నారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం, పాఠశాలల్లో ఉన్న మౌళిక వసతులు అంశంలో గత పది సంవత్సరాలలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు.

పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డైట్ చార్జీలు పెరగకపోవడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందించలేక ఉపాధ్యాయులు చాలా కష్టాలు పడ్డారని, వీటిని గమనించిన ప్రజా ప్రభుత్వం కమిటీ వేసి పెరిగిన ధరలకు అనుగుణంగా 15 రోజులలో నివేదిక తప్పించుకొని 40 శాతం డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీలు రాష్ట్రంలోని 8 లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడతాయని, దీనివల్ల ప్రభుత్వానికి అదనపు భారం పడుతుందని, ఖజానాపై భారం పడిన పిల్లల భవిష్యత్తు కోసం భరిస్తున్నామని, వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు 5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం లో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లి దండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో ఈ రోజు వారిని ఆహ్వానిస్తున్నామని అన్నారు.

ప్రతి పేదవాడికి సమీకృత గురుకులాల్లో అడ్మిషన్స్ దొరికే వరకు అవసరమైన పాఠశాలల నిర్మాణం చేస్తామని అన్నారు. బోనకల్ మండలం లక్ష్మీపురం వద్ద యంగ్ ఇండియా సమీకృత విద్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేశామని, త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి నెలల తరబడి గురుకులాల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వీటిని పరిశీలించి పూర్తి స్థాయిలో క్లియర్ చేశామని అన్నారు. గురుకులాలకు వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇకపై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటా మని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

పాఠశాలలో పరిశుభ్రతకు ఎక్కడ లోటు లేకుండా అధ్యాపకులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, అధ్యాపకులు అంతే జాగ్రత్తగా చూసు కోవాలని, మన గురుకులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని , ఉపాధ్యాయులు పిల్లలచే పూజింపబడాలని కోరుకుంటున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు మహిళా సంఘాలచే కల్పించామని, గతంలో నిర్లక్ష్యం వహించిన డీఎస్సీని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేపట్టి 11 వేల మంది టీచర్లను భర్తీ చేశామని, త్వరలో మరో 6000 టీచర్ల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోనే 55 వేలకు పైగా నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించామని, ప్రభుత్వంలో ఉన్న ఖాళీల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటించామని, స్వయం ఉపాధి ద్వారా మిగిలిన యువకులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా 40 శాతం డైట్ చార్జీలను పెంచడం ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా నడిచే కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, ఆశ్రమ పాఠశాలలు మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ గురుకులాలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు అమలు అవుతాయని అన్నారు.

అంతకు ముందు కార్యక్రమంలో గురుకులంలో 10వ తరగతి చదువుతున్న గిరీష్ అనే విద్యార్థి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో పిల్లల ఆరోగ్య చెక్ అప్, పౌష్టికాహారం అందేది కాదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పిల్లలకు మంచి ఆహారం అందుతుందని రెగ్యులర్ గా హెల్త్ చెకప్ జరుగుతున్నాయని అన్నారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచడం వల్ల విద్యార్థులకు చాలా మేలు జరుగుతుందని, ఇందుకు గాను ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు విద్యార్థి తెలిపారు. గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదివే లోకేష్, జగదీష్ విద్యార్థుల తండ్రి నరేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం పిల్లలు చాలా ఆనందంగా ఉన్నారని, పాఠశాలలో డైట్ చార్జీలతో పాటు సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని, తన ఇద్దరు పిల్లలు గతంలో చాలా ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుతం చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. బోనకల్ మండలం లోని విద్యార్థుల పట్ల ప్రత్యేకంగా డిప్యూటీ ముఖ్యమంత్రి చల్లని చూపు ఉంటుందని అన్నారు.

గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదివే గిరిష్ తల్లి మాట్లాడుతూ, గతంలో తన కుమారుడు ఇక్కడ చదివేందుకు నిరాకరించాడని, డార్మెంటరీ, ఫుడ్ బాగా ఉండేవి కాదని, ఇక్కడి ప్రిన్సిపల్ తన పిల్లలుగా భావించి బాగా శ్రద్ధ వహించారని,ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పిల్లలకు సౌకర్యాలు బాగా ఉన్నాయని తెలిపారు. గురుకులాల్లో పదవ తరగతి తర్వాత ఇంటర్ విద్య మాత్రమే ఉంటుందని, డిప్లొమా వంటి కోర్సులు కూడా ఉండేలా చూడాలని ఆమె ఉప ముఖ్యమంత్రిని కోరారు. అనంతరం విద్యార్థులతో, విద్యార్థుల తల్లిదండ్రులలో కలిసి ఉప ముఖ్యమంత్రి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహా రావు, ఆర్.సి.ఓ., ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

**ప్రైవేటు హాస్పిటల్స్ ఫీజుల దోపిడిని నియంత్రించాలి: పి ఓ డబ్ల్యు పి వై ఎల్ డిమాండ్**

ఖమ్మం ,డిసెంబర్ 14 ( వాయిస్ టుడే ): ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలని, కార్పొరేటు,ప్రైవేటు హాస్పిటల్స్ లో అధిక పేజీల దోపిడిని అరికట్టాలని,ఖమ్మం, కొత్తగూడెం,సత్తుపల్లి, మధిర,ఇల్లందు, వైరా, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి లో ఖాళీగా ఉన్న డాక్టర్స్, నర్సు ల పోస్టులను, డెంటల్, న్యూరో సర్జన్ నెఫ్రాలజీ రేడియాలజిస్ట్ గుండె తదితర డాక్టర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని పారిశుధ్య పనులను వెంటనే చేపట్టాలని, కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, ప్రైవేటు కార్పొరేట్ హాస్పిటల్స్ లో అధికంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ హాస్పిటల్స్ లోనే రోగులను ప్రైవేటు హాస్పిటల్స్ కు తరలించే విధానం పై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని, టెస్టుల ధరల సూచీని బోర్డులపై ప్రకటించాలని డిమాండ్ చేస్తూ,డిసెంబర్ 14వ తేదీ శనివారం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారికి ఖమ్మం లో తన క్యాంప్ ఆఫీసులో పి వై ఎల్,పి ఓ డబ్ల్యు ఖమ్మం జిల్లా,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీలు సంయుక్తంగా మెమోరాండం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం పూర్వ రాష్ట్ర కార్యదర్శి చంద్ర అరుణ, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్ లు మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్ లో ఉన్న ప్రధాన హాస్పిటల్స్ లో మాతా శిశు కేంద్రంలో గైనకాలజిస్ట్ పోస్టులు రెండు, హెడ్ నర్సు పోస్టులు 4,నెఫ్రాలజిస్ట్ పోస్టులు ఒకటి డెంటిస్ట్ పోస్టు ఒకటి న్యూరో సర్జన్ పోస్టు ఒకటి టెక్నీషియన్ లేరని, ప్రైవేటు మెడికల్ షాపులను ఎత్తివేయాలని సరిపడా మందులను ఇవ్వాలని పాత హాస్పిటల్ వర్షాలకు కురుస్తుందని మూత్రశాలలను బయట ఆవరణలో నిర్మించాలని లోపల ఉన్న మూత్రశాలలను మెరుగుపరచాలని, ప్రతి వార్డులో మూత్రశాలలు నిర్మించాలని, ఎక్స్‌రే మిషన్ సరిగా పనిచేయట్లేదు అని దాని మీద మెరుగుపరచాలని వాహనాలను పెట్టుకునే వారి దగ్గర డబ్బులు వసూలు చేయటం ఆపి చేయాలని వికలాంగులకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలోని ప్రభుత్వ హాస్పిటల్స్ లో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని, జిల్లా హాస్పిటల్స్ అన్ని ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలు అందించాలని ప్రాథమిక ఏరియా హాస్పిటల్ లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని ప్రభుత్వ హాస్పిటల్స్ లో మౌలిక వసతులు కల్పించాలని డాక్టర్లు నర్సులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రైవేటు కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఫీజుల తోటి అరికట్టాలని టెస్టు మందుల పేరుతో ఇష్టారాజ్యంగా ఫీజులు వస్తువులను నియంత్రించాలని, అనవసరమైన ఆపరేషన్ చేయడానికి నియంత్రించాలని మెడికల్ మాఫియాను అరికట్టాలని, ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్ లపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసిన జేఐహెచ్



ఖమ్మం డిసెంబర్ 14 ( వాయిస్ టుడే ): ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లో శనివారం జమాతే ఇస్లామీ హింద్ మహిళ విభాగం ఇందిరానగర్ శాఖ ఆధ్వర్యంలో పండ్లను పంపిణీ చేశారు. అనంతరం జె ఐ హెచ్ ఇందిరా నగర్ శాఖ అధ్యక్షురాలు హుస్నేన్ బి బాధ్యులు ఆరిఫా , జాహేరా, వాహేదా , అఫ్సర్ సుల్తానా , షమీమ్,రహమత్ , ఆసియా ,హబీబా , హుస్నేన్ బి లు ఆస్పత్రిలోని డాక్టర్లను , నర్సులను కలుసుకొని ఆస్పత్రి లో రోగులకు అంధ చేస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులను పరామర్శించి , వారి ఆరోగ్య స్థితిగతులను , ఆస్పత్రిలో చేస్తున్న చికిత్సలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు హుస్నేన్ బి మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ గా భావిస్తూ ఈ సేవా కార్యక్రమాన్ని తలపెట్టిన మన్నారు. తమ జమాతే ఇస్లామి హింద్ సంస్థ ఆధ్వర్యంలో ఇటువంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పరోపకారార్థం ఇదం శరీరం అన్న విషయాన్ని గుర్తు చేస్తూ మనం చేసిన సేవలు ద్వారానే మనకు మంచి జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో చేతనయినంత మేరకు సహాయం చేయాలని కోరారు. మనం పరులకు చేసిన సహాయం బట్టి మనకు దేవుడు కూడా సహాయపడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి



కూసుమంచి, డిసెంబర్ 14: ( వాయిస్ టుడే ) పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మంత్రి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం, మహ్మదాపురం లోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి విద్యార్థులు, అధికారులు బ్యాండ్ వాయిస్తూ, పూలతో ఘనంగా స్వాగతం పలికారు.

ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను మంత్రి ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదోని పిల్లలు కూడా ధనికుల పిల్లల్లా చదవాలని, పేదోని పిల్లల కోరికలు తీరేలా ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచిందన్నారు. ప్రభుత్వానికి అదనంగా సుమారు 500 కోట్ల భారం పడుతున్నప్పటికి, దీనిని భారంగా కాక, బాధ్యతగా చేశామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాక ఇవ్వని వాటిని కూడా అమలు చేస్తున్నామన్నారు. గడిచిన పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం పేదవారి పిల్లలను పట్టించుకోలేదని, ఇందిరమ్మ రాజ్యంలో హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు నలభై శాతం కాస్మొటిక్ చార్జీలు 250 శాతానికి పెంచామని అన్నారు.

డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు మంత్రి తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 150 కోట్ల రూపాయల తో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం చేస్తున్నట్లు, అన్ని సదుపాయాలు ఇంటర్నేషనల్ స్థాయిలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. 52 నుంచి 54 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాలకు ఈ సంవత్సరం బడ్జెట్ లోనే నిధులు కేటాయించుకున్నామని, త్వరలోనే నిర్మాణాలు చేపడతామని అన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో కొన్ని చేసాం, ఇంకా కొన్ని చేయాల్సి ఉందని, గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల ఇబ్బందులు కలిగాయని, అన్ని చక్కదిద్దుకొని, ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళల ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో విద్య, వైద్యం కి పెద్దపీట వేశామని మంత్రి తెలిపారు. ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అందిస్తున్నామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదవారికి 10 లక్షల ఉచిత వైద్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న గత ప్రభుత్వం వదిలేసిన ప్రాజెక్టు లను పూర్తి చేస్తున్నామని అన్నారు. ఖర్చు పెట్టె ప్రతి రూపాయి పేదవారికి చెందే విధంగా అధికారులు సహకరించాలని, పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీలు సద్వినియోగం చేయాలని మంత్రి అన్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, స్వంత పిల్లలా చూసుకోవాలని మంత్రి తెలిపారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపుతో పాటు, కిచెన్ మేనేజ్మెంట్ పై దృష్టి పెట్టిందన్నారు. దశల వారిగా 3 నెలలు సిబ్బందికి కిచెన్, స్టోరేజ్ నిర్వహణపై శిక్షణ ఇస్తామన్నారు. తల్లిదండ్రులు సంతృప్తి గా వుండేలా, పిల్లలు బాగుగా వుండేలా కృషి చేస్తామని అదనపు కలెక్టర్ అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పిల్లలతో కలిసి భోజనం చేశారు. అంతకుముందు మంత్రి, పాఠశాలలో సిద్ధం చేసిన వంటలను పరిశీలించారు. స్టోర్ రూమ్ పరిశీలించారు. సామాగ్రి ఎన్ని రోజులకు వస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రుడ్లను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న పాఠశాల భవన పనులను పరిశీలించారు. రూ. 5 కోట్లతో జి ప్లస్ 3 గా నిర్మిస్తున్న పాఠశాల కాంప్లెక్, ప్రిన్సిపాల్, స్టాఫ్ క్వార్టర్స్, సెక్యూరిటీ రూమ్ ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. నాణ్యతలో రాజీ లేకుండా, అగ్రిమెంట్ సమయంలోగా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. పాఠశాల కాంపౌండ్ నిర్మాణం పూర్తి చేయాలని, సుందరీకరణ, జనరేటర్, ఆర్వో ప్లాంట్ ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస రెడ్డి, సిఇ శంకర్, డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, ఇఇ తానాజీ, తహసీల్దార్ రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాజీ మార్గమే రాజ మార్గము

### కక్షిదారులకు సుప్రీంకోర్టు లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులను పరిష్కరించుకోవచ్చు.

జగిత్యాల జిల్లా మెట్పల్లి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి నాగేశ్వరరావు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి విచ్చేసిన మెట్పల్లి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి నాగేశ్వర రావు మాట్లాడుతూ.................... కోర్టులలో పెండింగ్ కేసులు లను కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చునని తద్వారా ఖర్చులు ఆదా చేసుకోవచ్చని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో పెండింగ్లో ఉన్నటువంటి పలు సివిల్ క్రిమినల్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు బ్యాంకు కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి అరుణ్ కుమార్,న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్,డి.ఎస్.పి రాములు,కమిటీ సభ్యులు వెంకటస్వామి, శంకర్ రెడ్డి,ఏజిపి హాఫీజ్,ఉపాధ్యక్షుడు రాంబాబు, న్యాయవాదులు వెంకటేశ్వర్లు,శ్రీనివాస్,శేఖర్,భానుమూర్తి, మన్నె గంగాధర్, జగన్,మానస,రమేష్, సునీల్,ప్రతాప్,భూషణ్,రాజేశ్వర్, వెంకటేష్, సిఐ నిరంజన్ రెడ్డి,ఎస్సై లు కిరణ్,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



### సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్..

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,కమిషనర్ చిరంజీవి,స్థానిక కౌన్సిలర్ అజార్, ఎ ఈ శరన్,ముజీబ్,దుమాల రాజ్ కుమార్, అరిఫ్, అహమ్మద్,షకీర్, ఫిరోజ్,కుతుబ్,ఖలీం, యసర్, సుభాన్, కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

## పాలేరు ప్రతిపాదిత రైల్వే లైన్ సమస్య తీవ్రం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీల బృందంతో కలిసి కేంద్ర రైల్వే మంత్రికి వినతి



ఖమ్మం, డిసెంబర్ 14 ( వాయిస్ టుడే ): పాలేరు నియోజకవర్గం గుండా ప్రతిపాదించిన కొత్త రైల్వే లైన్ల కారణంగా.. ఇక్కడి ప్రజలు, రైతులకు తీవ్ర నష్టం వాటిల్లనుండడంతో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి స్పందించి.. ఈ అంశాన్ని ఢిల్లీ దాకా తీసుకెళ్లారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీల బృందంతో కలిసి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే నెట్వర్క్ అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూనే.. పాలేరు నియోజకవర్గం గుండా ప్రతిపాదిత కొత్త రైల్వే లైన్లతో స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. పాలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో.. రైతులకు తీవ్ర నష్టం వాటిల్లనుందని తెలిపారు. ఈ ప్రాంతలో చాలా మంది షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు మరియు మైనారిటీలకు చెందిన వారున్నారని, వ్యవసాయ భూములపై ఆధారపడి జీవిస్తున్న వారి పరిస్థితి దెబ్బతింటుందని వివరించారు.

**కేంద్ర రైల్వే మంత్రికి..ముఖ్యమంత్రితో కలిసి ఖమ్మం ఎంపీ వివరించిన ప్రధాన సమస్యలు..**

పాలేరు నియోజకవర్గం లోని అన్ని మండలాల్లోని సారవంతమైన భూముల్లోంచి, స్తంభాద్రి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (సుడా) అతి ఖరీదైన స్థలాల్లోంచి వెళ్లేలా ప్రతిపాదించిన డోర్నకల్ – మిర్యాలగూడ, గద్వాల రైల్వే లైన్ తో ఇక్కడి ప్రజలు తీవ్రంగా నష్టపోతారని.. లైన్ ను కచ్చితంగా మార్చాల్సిందేనని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి తెలిపారు. డోర్నకల్ నుంచి వయా పాపడ్ పల్లి – జాన్ పహాడ్ ( మిర్యాలగూడ), అలాగే డోర్నకల్– గద్వాల రైల్వే లైన్లు పూర్తిగా పాలేరు నియోజకవర్గ%శీ% మీదుగా వెళ్లనుండడంతో.. ఈ ప్రాంత వాసులకు తీరని నష్టం చేకూరుతుందని అన్నారు.

**పాలేరు నియోజకవర్గంలో..భూ సేకరణతో రైతులకు తీవ్ర నష్టం..**

ఖమ్మంలో అదనంగా.. మూడో రైల్వే లైన్ నిర్మాణం పూర్తి దశకు వచ్చిందని.. ఇక్కడికి ఆరు జాతీయ రహదారులతో అనుసంధానం ఉందని.. ఈ ప్రాంతంలో కొత్తగా రైల్వే లైన్ తో ప్రజలను తీవ్రంగా నష్టపరచడం కంటే.. ప్రత్యామ్నాయ మార్గం చూడటమే ఉత్తమమని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సూచించారు. స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(%ూఖణూ%) సుడా పరిధిలో.. రూ.కోటి నుంచి రూ. 4 కోట్ల వరకు భూముల ధరలు ఉన్నాయని.. ఈ ప్రాంత వాసులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. ప్రత్యామ్నాయంగా సూచిస్తున్న.. డోర్నకల్– వయా వెన్నారం, మన్నెగూడెం, మరిపెడ, మోతేలమీదుగా కొత్త లైన్ నిర్మించాలని సూచించారు.

**మరిపెడ.. మోతే మీదుగా అయితే 19 కి. మీ. దూరం.. వ్యయభారం తగ్గుతాయి..**
**ఆయా ప్రాంతాలకు లబ్ధి చేకూరుతుంది..**

డోర్నకల్– మిర్యాలగూడ(జాన్ పహాడ్) నూతన రైల్వే లైన్ ను పాలేరు నియోజకవర్గ%శీ% మీదుగా కాకుండా.. ప్రత్యామ్నాయ వెన్నారం..మన్నెగూడెం, మరిపెడ, మోతే మీదుగా నిర్మిస్తే.. మొత్తం 124 కిలోమీటర్ల నుంచి 19 కి. మీ. దూరం తగ్గుతుందని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కేంద్ర రైల్వేమంత్రికి వివరించారు. అలాగే.. భూ సేకరణ వ్యయం బాగా తగ్గి.. ఇటు లైన్ నిర్మాణ ఖర్చుకు సంబంధించి ప్రభుత్వానికి, రైల్వేకు రూ. కోట్లాది రూపాయలు ఆదా అవుతాయని తెలిపారు. మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లోని వెనుకబడిన ప్రాంతాలకు ఈ కొత్త రైల్వే లైన్ తో ఊతం ఇచ్చినట్లు అవుతుందని తెలిపారు.

**ఈ విషయం పున:పరిశీలించాలని..**

పాలేరు నియోజకవర్గ రైతులు, ప్రజల మేలుకోరి ప్రతిపాదిత రైల్వే లైన్లను తాను సూచించిన ప్రత్యామ్నాయం చూడాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు.. మల్లు రవి, సురేష్ శేట్కర్, పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, గడ్డం వంశీ, కడియం కావ్య, కుందూరు రఘువీర్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, మాజీ ఎంపీ హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.




## మినీ బ్రిడ్జిని నిర్మించాలి

### సిపిఎం నాయకుల డిమాండ్

ఖమ్మం ,డిసెంబర్ 14 ( వాయిస్ టుడే): గాంధీచౌక్ కమాన్ బజార్ అనుసంధానంగా మినీ బ్రిడ్జిని నిర్మించాలి అని సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ లు డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం వన్ టౌన్ కమిటీ, 3 టౌన్ కమిటీల ఆధ్వర్యంలో గాంధీచౌక్ మధ్య గేటు వద్ద సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ మరియు మధ్య గేటు నుండి గాంధీచౌక్ సర్కిల్ నుండి గోల్డ్ షాపుల లైన్ నుండి మళ్లీ మధ్య గేట్ వరకు ప్రదర్శన మరియు సంతకాల సేకరణ చేయడం జరిగింది. అనంతరం జరిగిన సభకు సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ లు మాట్లాడుతూ గాంధీ చౌక్ హరకరబాయి సెంటర్, ప్రకాష్ నగర్, సుందరయ్య నగర్ పంపింగ్వేల్ రోడ్డు,ఈ సెంటర్ల నుండి అనేక వేలమంది కమాన్ బజార్ వైపు వెళ్లడానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారు ఎప్పుడు రైల్వే గేటు మూసి ఉండడంతో ద్విచక్ర వాహనాలు ప్రయాణికులు పాదచారులు చాలాసేపు వేచి ఉండాల్సి వస్తుంది అలాగే కమాన్ బజార్ నుంచి వచ్చే ప్రయాణికులు కూడా అటువంటి కస్పా బజారు పాత బస్టాండ్ నుండి కమాన్ బజారు నుండి గాంధీ చౌక్ రావాలంటే చర్చి కంపౌండ్ బ్రిడ్జి గాని ఇది పాత బస్టాండ్ దగ్గర బ్రిడ్జి గాని చుట్టూ తిరిగి రావాల్సి వస్తుంది దీనివల్ల సమయం వృధా అవుతుంది మరియు ట్రాఫిక్ అంతరాయం మరియు పెట్రోల్ కూడా ఖర్చవుతుంది. కావున గాంధీ చౌక్ కమాన్ బజార్ ఉన్న మధ్య గేటు దగ్గర మినీ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేటట్లు ఈ ప్రభుత్వం చేయాలని ఈ బ్రిడ్జిని నిర్మించే దిశగా స్థానిక మంత్రులు చొరవ చూపాలని ఆ దిశగా రైల్వే వారికి ప్రతిపాదనలు పంపి నిధులు కేటాయించే విధంగా మంత్రులు కృషి చేయాలని ఆయన కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, ఎస్.కె మీరా సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి షేక్ నాగులమీరా, టూ టౌన్ కార్యదర్శి బోడపాట్ల సుదర్శన్ రఘునాథపాలెం మండలం కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి, అర్బన్ మండల కార్యదర్శి బత్తిని ఉపేందర్, 35వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్యపాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పర్యవేక్షించిన జిల్లా పరిషత్ సీఈవో దీక్షా రైనా

ఖమ్మం, డిసెంబర్ 14 ( వాయిస్ టుడే ): 48వ డివిజన్ లో జరుగుతున్న ప్రజాపాలన ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో స్థానిక కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు గారు పర్యవేక్షణలో జిల్లా పరిషత్ సీ.ఈ.వో. శ్రీమతి దీక్ష రైనా డివిజన్లో పర్యటించి సర్వే చేస్తున్న తీరును పూర్తి వివరాలను, లబ్ధిదారులను పలకరిస్తూ పూర్తి సమాచార సేకరణ జరుగుతున్న తీరును పరిశీలించడం జరిగింది. సంబంధిత సర్వే అధికారులకు సర్వే పూర్తిగా పారదర్శకంగా జరగాలని ప్రతి ఒక్క లబ్ధిదారుల యొక్క సమాచారాన్ని సేకరించాలని అధికారులను సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు గారు ఎక్స్ కౌన్సిల్ సభ్యులు అవంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షులు చేతి కృష్ణ, మైనారిటీ నాయకులు షేక్ బాబా, డివిజన్ బాధ్యులు గుగులోతు కిషన్ నాయక్, గుత్తి నవీన్, గురు స్వామి, వేల్పుల శ్రీనివాస్, తదితరులు పాల్గొనడం జరిగింది.




## జాతీయ లోకదాలతో చాలా వరకు కేసులు పరిష్కరించిన జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సుధాకర్

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 14: కామారెడ్డి జిల్లా కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కి సుధాకర్ చాలా కేసులు పరిష్కరించినారని తెలియజేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రాజీ మార్గమే రాజా మార్గమని తెలియజేస్తూ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు మరియు సెకండ్ ఏడిఎం కోర్ట్ మరియు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్ ల యాక్సిడెంట్ కేసులు మరియు కొట్టుకున్న కేసులు భార్య భర్తల కేసులు మరియు అనేక రకాలైన కేసులను ప్రజ లు ఈ జాతీయలో రాజీ పడడంతో కేసులను కొట్టివేసినట్టుగా జడ్జి గారు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జాతీయ లోక్ అదాలకు బెంచ్ మెంబరు న్యాయవాది ఎం ఏ సలీం, అంగరాజ్, ఏపీపిఓ అశోక్, కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి మరియు కోర్టు సిబ్బంది, స్థానిక పోలీసులు మరియు కక్షిదారులు పాల్గొన్నారు.



## నకిలీ నోట్ల తయారీ ముఠా అరెస్టు

**పెట్టుబడి దారు తెలంగాణ వ్యక్తి..**

**తయారు చేసేది ఉత్తరాది రాష్ట్రాల వ్యక్తులు**

**పట్టుబడిన వారిలో కామారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు**

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 14: నకిలీ నోట్ల తయారీ ముఠాను కామారెడ్డి జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.56లక్షల నకిలీ కరెన్సీ, నోట్ల తయారీకి ఉపయోగించిన సామగ్రిని సీజ్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను కామారెడ్డి ఎస్పీ సింధుశర్మ శనివారం వెల్లడించారు. ఈనెల 13వ తేదీన బాన్సువాడ పోలీసులు కొయ్యగుట్ట వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా వారిని చూసి ఓ కారులోని వ్యక్తులు పరారయ్యేందుకు ప్రయత్నించారు.

పోలీసులు వారిని వెంబడించి పట్టుకుని తనిఖీ చేయగా కారులో రూ.30 లక్షల నకిలీ కరెన్సీ పట్టుబడగా, అందులోని ముగ్గురు వ్యక్తులు కడపత్రి రాజగోపాల్, కొలవార్ కిరణ్ కుమార్, రమేశ్ గౌడ్ ను అదుపులోకి తీసుకుని విచారించారు. రాజగోపాల్ కర్ణాటకకు చెందిన హుస్సేన్ పీరాతో కలిసి నకిలీ నోట్లు తయారు చేసేందుకు పెట్టుబడి పెట్టి తెలంగాణ, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తరాఖండ్, మహారాష్ట్రకు చెందిన వ్యక్తులతో ముఠా ఏర్పాటు చేశారు. బోయిన్ పల్లిలోని అంటిలియా అపార్ట్ మెంట్ లోని పెంట్ హౌస్ ను నెలకు రూ.లక్ష చొప్పున అద్దె చెల్లిస్తూ తీసుకున్నారు. అందులోనే నకిలీ నోట్లు తయారు చేసి చలామణి చేస్తున్నారు. మొత్తం రూ.60లక్షల విలువైన నకిలీ కరెన్సీని తయారు చేశారు. అందులో నుంచి రూ.3లక్షల నకిలీ కరెన్సీని బిచ్కుందకు చెందిన కిరణ్ కుమార్, బాన్సువాడకు చెందిన రమేశ్ గౌడ్ కు చలామణి నిమిత్తం ఇచ్చారు. వారు నకిలీ కరెన్సీని చలామణి చేయడంతో 13వ తేదీన రాజగోపాల్ మరో రూ.30లక్షల నకిలీ కరెన్సీని తీసుకువచ్చి కిరణ్ కుమార్, రమేశ్ గౌడ్ కు ఇచ్చారు. ముగ్గురూ కలిసి కారులో వెళ్తూ పోలీసులకు పట్టుబడ్డారు. పోలీసులు అంటిలియా అపార్ట్ మెంట్ కు వెళ్లి రూ. 26లక్షల 90వేల విలువైన రూ.500 నోట్ల నకిలీ కరెన్సీ, నకిలీ నోట్ల తయారీకి వినియోగించిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

## గర్భిణీ కి రక్తదానం చేసిన ముదాం నర్సింలు పటేల్



కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 14: కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహేశ్వరి అనే గర్భిణీ మహిళకు ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో పేషంట్ కుటుంబసభ్యులు కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులను సంప్రదించడంతో ఒక్క ఫోన్ కాల్ తో వెంటనే స్పందించిన కామారెడ్డి కేంద్రానికి చెందిన ముదాం నర్సింలు ఒక ప్రాణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో వెంటనే వచ్చి రక్తం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు కూడా రక్తదానం చేయాలనీ మరియు రక్తం దానం చేస్తే మళ్లీ రక్తం వస్తుంది కానీ, రక్తం అందక పోయిన ప్రాణం తిరిగి రాదు.మనం చేసే రక్తదానం వలన వెలకట్టలేని విలువైన ప్రాణం రక్షించబడుతుంది. యువత మానవత్వంతో స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా ఒక్క ఫోన్ కాల్ చేయగానే వచ్చి రక్తదానం చేసిన నర్సింలు కి జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ లు ధన్యవాదాలు తెలిపారు.

## కామారెడ్డి పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ



కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 14: బీబీపేట్ మండలం శేరిబీబీపేట్ గ్రామానికి చేందిన లక్ష్మీనారాయణ కుమార్తె చైత్ర అనారోగ్యంతో బాధపడుతూ అపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ల కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగా వెంటనే మన ప్రియతమా నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి లక్ష్మీనారాయణ కుమార్తె చైత్ర ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 1,00,000/-రూపాయల ఎల్.ఓ.సి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీబీపేట్ మండలం జనగామ గ్రామంలో తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 14: ఈ సందర్భంగా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సహాయ సంచాలకులు, %ణతీ%.అబ్దుల్ మజీద్, మరియు స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ హేమశ్రీ మాట్లాడుతూ రైతులు అందరూ ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆవులు గేదెలు ఏవైనా కట్టనిచో వాటిని పరీక్షించి గర్భకోశ వ్యాధులకు తగిన చికిత్స అందించడం జరిగింది మరియు లింగ నిర్ధారిత వీర్యము గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ లింగ నిర్ధారిత వీర్యము వాడడం వలన 90% ఆడదూడలు మాత్రమే జన్మిస్తాయని తెలిపారు దీనికిగాను రైతు వాటా 250 రూపాయలు చెల్లించాలని తెలిపారు. ఒకే పశువుకు వరుసగా రెండు ఎదలలో లింగ నిర్ధారిత వీర్యము వాడిన చూలు కట్టకపోతే రైతు వాటా 500 రూపాయలు రైతు అకౌంట్ కు వాపస్ ఇవ్వబడును. ఈ శిబిరంలో దాదాపు 38గేదెలు 12 ఆవులకు చికిత్స చేయడం జరిగింది. కృత్రిమ గర్భాధారణ 8 మరియు40 దూడలకు నట్టల నివారణ నివారణ మందు నివారణ మందు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బీబీపేట్ పశు వైద్య అధికారిని డాక్టర్ హేమాశ్రీ మరియు డాక్టర్ రాంచందర్ గారు , %ఙూణూ% సూపర్వైజర్ కృష్ణ మరియు గోపాల మిత్రులు విజయ్,రాము పశువైద్య సిబ్బంది శ్రీరాం , రాజయ్య , మరియు గ్రామస్తులు మరియు రైతు సోదరులు అందరు పాల్గొనడం జరిగింది.



# కరెంటు ఆదా చేదాం- భావితరాలకు భరోసానిద్దాం..

**మంత్రి కందుల దుర్గేష్ ..**

**జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను ప్రారంభించిన మంత్రి..**

**20 వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు..**

**వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి..**



రాజమహేంద్రవరం, డిసెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) విద్యుత్ ఎంతో విలువైనది, దానిని వృధా కాకుండా కాపాడుకుందామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

శనివారం స్థానిక వై జంక్షన్ లో ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో ఈ శనివారం నుంచి 20 వ తేది వరకు జరగనున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల కార్యక్రమాన్ని జెండా ఊపి మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ రూపొందించిన జాతీయ ఇంధన వారోత్సవాల పోస్టర్ ను మంత్రి దుర్గేష్, జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఇంధనం పొదుపు పై అవగాహన తప్పనిసరి అని తెలిపారు. సాంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఈడి బల్బులను వాడదామని తద్వారా 60 శాతం కు పైగా విద్యుత్ ఆదా చేద్దామని పిలుపునిచ్చారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ను పొదుపుగా వినియోగించాలని మంత్రి సూచించారు. సమిష్టి కృషితోనే ఇది సాధ్యమని మంత్రి అభిప్రాయపడ్డారు. ఇంధనం పొదుపు వల్ల డబ్బు ఆదా చేసుకోవచ్చన్నారు. ప్రధానంగా ఎలక్ట్రిసిటీ, బొగ్గు, డీజిల్, పెట్రోల్ విషయంలో ప్రత్యామ్నాయం ఆలోచించాలన్నారు. క్రమంగా శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూనే సౌర శక్తిని వినియోగించుకునేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో ఇంటిపై సోలార్ పలకల ఏర్పాటుతో ఎవరికి వారే విద్యుత్ తయారు చేసుకొని తద్వారా ఎలక్ట్రిసిటీ వాడకాన్ని తగ్గించాలి అని సూచించారు.దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా ఇంధనం పొదుపు విషయంలో ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు.

జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ ఇంధన పొదుపు మీద ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిన్నటి రోజున విజయవాడలో నిర్వహించిన సమావేశంలో విజన్ ఏ 2047 ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలు అమలులో భాగంగా పది సూత్రాల అంశాలను చక్కగా అర్థమయ్యే విధంగా విశదీకరించారని అన్నారు. అందులో ఇంధనం పొదుపు కూడా ఒక భాగముగా ఉందన్నారు. భవిష్యత్తు అభివృద్ధిలో విద్యుత్ చాలా అవసరమని దానిని పొదుపు చేయడం ద్వారా అధిగమించవచ్చన్నారు. ఒక యూనిట్ విద్యుత్తును ఆదా చేయటం వల్ల రెండు యూనిట్లు ఉత్పత్తి భారం తగ్గుతుందన్నారు. అదేవిధంగా విద్యుత్ సంబంధిత బల్బులు ఇతర పరికరాలు కొనుగోలు సమయంలో తక్కువ విద్యుత్తును వినియోగించేలా చేస్తే విద్యుత్ ఆదా పెరుగుతుందన్నారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ మాట్లాడుతూ భావితరాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ విద్యుత్ పొదుపును ఆదా చేసి పునాదులు వేద్దాం అన్నారు. కార్యక్రమంలో ఏపీ ఈపిఎంఇ ఎస్ఈ కే. తిలక్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎన్. సామ్యూల్, వై. డేవిడ్, వై. నారాయణ అప్పారావు, డి.శ్రీధర్ వర్మ, విద్యుత్ శాఖ ఇంజనీర్లు ఉద్యోగులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## హెూమియో వైద్యశాలను ప్రారంభించిన శాసనసభ్యులు

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 14: కామారెడ్డి పట్టణంలో 14వ వార్డు లో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరంను ప్రారంభించిన శాసనసభ్యులు 35వ వార్డులో( దేవునిపల్లి) ఈ రోజు దత్త జయంతి సందర్భంగా దత్తాత్రేయ ఆలయంలో దత్తత్రేయుడిని దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి.



## ఈనెల 16వ న పోలవరంకు ముఖ్యమంత్రి రాక..

**భద్రత ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ**

జంగారెడ్డిగూడెం, డిసెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) పోలవరం కుముఖ్యమంత్రి ఈనెల 16వ తేదీన రానున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి ధాత్రి రెడ్డి,ఏలూరు జిల్లా అదనపు ఎస్పి ఎన్ సూరిశ్చంద్ర రావు, పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు ఇతర పోలీసు అధికారులతో కలిసి భద్రతా ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనలోఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా క్షుణ్ణంగా పర్యవేక్షణ చేయాలని, పోలీసు అధికారులకు ఎస్పీ సూచించారు. సమావేశ ప్రాంగణంలో ట్రాఫిక్ నియంత్రణ, సందర్శకుల అనుమతులు అలాగే అత్యవసర సేవల కోసం ప్రత్యేక ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని ఎస్పీ ఆదేశించారు. అదేవిధంగా భద్రతా చర్యల్లో భాగంగా ప్రతి అంశాన్ని పర్యవేక్షించి, సమర్థంగా నిర్వహించాలని ఇతర డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు.

## వసతి గృహాల్లో మెరుగైన వసతులు



కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 14: వసతి గృహాల్లో ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తుందని కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ చంద్రకాంత్ రెడ్డి అన్నారు. బిక్కనూరు మండల కేంద్రంలోని బీసీ వసతి గృహంలో డైట్ ఛార్జీల పెంపు సందర్భంగా సంబరాలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, హాస్టల్ వార్డెన్ సునీత పాల్గొన్నారు.



## ఎమ్మార్వోని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**న్యాయం చేయాలంటూ వినతి**

టీ నర్సాపురం, డిసెంబర్ 14(వాయిస్ టుడే ప్రతినిధి): దివ్యాంగులైన అమ్మ రాజు రమాదేవి చౌదరికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం టీ నర్సాపురం మండలం మక్కినవారిగూడెం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి పోలవరం నియోజకవర్గం పరిశీలకులు విస్సంపల్లి సిద్దు మాదిగ టీ నర్సాపురం మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సిరిమల్లె గోపి చౌదరి, వికలాంగుల సంఘం నాయకులు ఎం ఎస్ పి ఏలూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు చౌదరి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొనగాళ్ల ముత్తయ్య, ఎం ఎస్ పి జంగారెడ్డిగూడెం మండల కన్వీనర్ ఈశ్వర్ దొర, ఎంఎస్పి జంగారెడ్డిగూడెం పట్టణ అధ్యక్షులు బొడ్డపాడు పండు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు గొల్ల గంగాధర్ మాదిగ, తడకముల ఆనంద మాదిగ, వెల్లంటే వెంకటేష్ మాదిగ, కాంతారాబాదుగా, బొడ్డపాటి రమేష్ మాదిగ,మరియు ఎంఆర్పిఎస్,ఎం ఎస్ పి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లలు ఉన్నంత చదువుకొని ఉన్నంత పదవులను అధిరోధించాలి: ఎస్పీ అశోక్

మెట్పల్లి మైనార్టీ బాలుర పాఠశాల,కళాశాలలో ఏర్పాటుచేసిన నూతన మెనూ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పిల్లలు ఉన్నతంగా చదువుకొని ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. ప్రభుత్వం మెనూ చార్జీలు 40 శాతం మేర కాస్మోటిక్ 200 శాతం మేర పెంచి విద్యపై తమకున్న విధానాన్ని తెలుపకన తెలిపిందని అన్నారు. ఈ విధమైన హాస్టల్లో తెలంగాణలో తప్ప దేశంల మరి ఏక్కడ లేవని తెలిపారు.ప్రభుత్వ విధానాన్ని విద్యార్థులు చక్కగా ఉపయోగించుకోవాలని అన్నారు.

అంతేకాక ఆయన విద్యార్థులతో మమేకమై వారి బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని క్లాస్ రూమలు స్టోర్ రూమ్ మూత్రశాలలు కిచెన్ డైనింగ్ హాల్ డార్మెటరీ ని తనిఖీ చేసి వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు. పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలను చూసి ఆయన మైమరిచిపోయారు వారిని అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్లను కొనియాడారు. అనంతరం ఓటు కమిటీ హెల్త్ కమిటీలతో సమావేశమై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కలిసి సహకరించి భోజనం చేశారు.మూడు గంటల పాటు పాఠశాలలో గడిపిన ఎస్పీ ఇక్కడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నందుకు ప్రిన్సిపాల్ ను అభినందించారు. వీరితో పాటు మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్,డిఎస్పి ఏ రాములు,సిఐ ఏ నిరంజన్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ కే తిరుపతి పాఠశాల కళాశాల కోఆర్డినేటర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..



# రెసిడెన్షియల్ స్కూల్స్ అంటే మల్టీ టాలెంటెడ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్స్

## సిఎం రేవంత్ రెడ్డి



చేవెళ్ల..డిసెంబర్ 14(వాయిస్ టుడే)మొయినాబాద్ మండలం చిలుకూరు గ్రామంలో సిఎం రేవంత్ రెడ్డి సభలో మాట్లాడుతూ....సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో మల్టీ టాలెంటెడ్ విద్యార్థిని విద్యార్థులు ఉన్నారని చెప్పి నాకు ఒక అవగాహన ఒక నమ్మకం ఆత్మవిశ్వాసం కల్పించినందుకు మీ అందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ.. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎంత ప్రయత్నం చేసినా వెల్ఫేర్ లేదా రెసిడెన్షియల్ స్కూల్స్ యొక్క ఇమేజ్ను పెంచకపోవడం వల్ల ప్రైవేట్ స్కూల్లో చదువుకుంటేనే నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని, ఇంగ్లీష్ మీడియం చదువుకుంటేనే విద్యార్థిని విద్యార్థులు రాణిస్తారని ఒక అపోహ బలంగా నాటుక పోయింది. ఆ అపోహలను తొలగించాలి రెసిడెన్షియల్ స్కూల్స్ అంటే మల్టీ టాలెంటెడ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్స్ ఇవి ఈనాడు కాదు ఆనాడు పీవీ నరసింహారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మొట్టమొదట రెసిడెన్షియల్ స్కూల్స్ విధానాన్ని వారు ప్రవేశపెట్టడం జరిగింది. సర్వేలు గ్రామంలో మునుగోడు శాసనసభ నియోజకవర్గ నల్లగొండలో నా వెళ్తే 1971 ఆ ప్రాంతంలో పీవీ నరసింహారావు మొట్టమొదటి రెసిడెన్షియల్ స్కూల్ని ప్రారంభించి ఉమ్మడి రాష్ట్రంలో ఉండే విద్యార్థులకు అవకాశం కల్పిస్తే అక్కడినుంచి చాలామంది ఐఏఎస్‌లో ఐపీఎస్‌లు చాలామంది అక్కడ సర్వే రెసిడెన్షియల్ స్కూల్లో చదువుకుని సెలెక్ట్ అయ్యారు. ఉదాహరణ ఈరోజు పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్గా నియామకం జరిగిన మొన్నటి వరకు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బాధ్యతలు నిర్వహించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుర్ర వెంకటేశం ఈరోజు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్గా నియామకం జరిగినా వారు విద్యార్థి..అతనికంటే ముందు పబ్లిక్ సర్వీస్ చైర్మన్గా పనిచేసిన మహేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర బీజేపి గా 35 సంవత్సరాల ఐపీఎస్ గా ఎన్నో ప్రతిష్టాత్మకమైన పోలీస్ రిఫార్మ్స్ తీసుకువచ్చిన మహేందర్ రెడ్డి కూడా సర్వేన రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థి నవోదయ రెసిడెన్షియల్ స్కూల్స్లో గాని కేంద్రీయ విద్యాలయాలలో గాని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ఈ రెసిడెన్షియల్ స్కూల్స్లో చదువుకున్న వాళ్ళు చాలా గొప్పగా రాణించారు. ప్రైవేటు కాలేజీలతో కాంపిటీషన్ చేయాల్సిన పరిస్థితి రావడం ఆ పరిస్థితుల్లో ప్రభుత్వం యొక్క ఫోకస్ రెసిడెన్షియల్ స్కూల్ మీద తగ్గడం తద్వారా ఈ రెసిడెన్షియల్ స్కూల్స్ ఆర్ గవర్నమెంట్ స్కూల్స్లో చదువుకునేవాళ్ళు అత్యంత నిరుపేదలు లేదా నిర్లక్ష్యానికి లోనైన వాళ్ళు మాత్రమే చదువుకుంటారని ఒక అపోహ బలంగా నాటుక పోయింది .ఈ అపోహల నుంచి విద్యాసంస్థల్ని ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సామాజిక వర్గాలకు సంబంధించిన వాళ్లకు ఒక సంపూర్ణమైన విశ్వాసం నమ్మకం కలిగించాలని ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం మేం బాధ్యత చేపట్టిన తర్వాత పలు దాఫాలుగా చర్చించడం జరిగింది. దీనికి సంబంధించి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఇతర మంత్రివర్గ సహచరులతో కమిటీ వేసి అసలు ఎలాంటి ప్రక్షాళన చేయాలి. ఏ విధంగా విధివిధానాలలో మార్పు తీసుకువచ్చే అధికారులతో పాటు ప్రజాప్రతినిధులను కూడా ఒక బాధ్యత అప్పగించి ఒక సోషల్ రెస్పాన్సిబిలిటీ ఒక సామాజిక బాధ్యతగా తప్పకుండా ఈ రెసిడెన్షియల్ స్కూల్ లలో విద్యా ప్రమాణాలను పెంచాలి. నాణ్యమైన వసతులను కల్పించాలని ఒక దృఢ సంకల్పంతోనే ఈనాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. అందులో భాగంగానే ఎనిమిది సంవత్సరాల నుంచి డైట్ చార్జెస్ గత ప్రభుత్వం పెంచాలని ఆలోచన కూడా చేయలే అంటే పూర్తిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత డైట్ చార్జెస్ విషయంలో కావచ్చు కాస్మెటిక్ ఛార్జెస్ విషయంలో లేదా మౌలిక వసతులకు సంబంధించిన అంశాలలో అనాటి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వలేదు. అవిశ్వాసాన్ని పునరుద్ధరించాలి ఒక నమ్మకం కలిగించాలి ప్రభుత్వం అంటే ప్రభుత్వం మాకోసం పనిచేస్తుంది .ప్రభుత్వం మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ఒక నమ్మకం విశ్వాసాన్ని కల్పించాలని ఆలోచనతో సింగల్ స్ట్రోక్ లో టైప్ చార్జెస్ విషయంలో 40% చార్జెస్ పెంచడం ద్వారా నాణ్యమైన ఫోటోని రోజు మన విద్యార్థిని విద్యార్థులకు వివరం ద్వారా ఆరోగ్యవంతమైన తెలంగాణగా తీర్చిదిద్దాలని మన ప్రభుత్వం భావించింది .కాస్మటిక్ చార్జెస్ తండాలలో కూడా మారుమూల పల్లెల నుంచి వచ్చిన పేద విద్యార్థిని విద్యార్థులు కాస్మటిక్ చార్జెస్ తల్లిదండ్రులను అడగలేక ఇబ్బంది పడుతున్న సందర్భంలో ఒకసారి కాస్మటిక్ చార్జెస్ గురించి మొత్తం నివేదిక తప్పించుకుంటే 16 సంవత్సరాల క్రితం దాదాపు 289లో 16 సంవత్సరాల నుంచి ఒక్క రూపాయి కూడా పెంచలేదు..

మరి 2008లో నిర్ణయించిన నిర్ధారించిన కాస్మటిక్ చార్జెస్ ఏ మూలకు విద్యార్థిని విద్యార్థులకు సరిపోవడం లేదు.ఆరు నెలలకు సంవత్సరానికి ఒకసారి ఎలాంటి ఉపయోగం లేకపోవడం ద్వారా ఈ పిల్లలు తల్లిదండ్రులను అడగడానికి మొహమాటపడి ఇబ్బ%శీ%దిపడి తల్లిదండ్రులని అడిగినా ఒకసారి ఇవ్వడానికి ఉండి లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు...

డైట్ చార్జెస్ టైం 40% పెంచడం కానీ కాస్మెటిక్ చార్జెస్ రెండు వందల శాతానికి పైగా పెంచడం జరగలేదు. మొదటిసారి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో రాష్ట్ర ప్రభుత్వంలో ఈనాడు ఇంత నిర్ణయించింది ఉద్యోగ అవకాశాలు రావడం లేదు అందుకే ఈరోజు ఇంజనీరింగ్ కాలేజీలలో ఉన్న సిలబస్ ని కూడా రెండు సంవత్సరాలు వాళ్ళు థియరీ నేర్చుకుంటే రెండు సంవత్సరాలు ప్రాక్టికల్గా కంపెనీల కెళ్ళి పెద్ద పెద్ద మల్టీ నేషనల్ కంపెనీ శిక్షణ పొందే విధంగా ఆ టైంలో సంస్థలు కూడా ఇచ్చే విధంగా మనం కంప్లీట్ గా సెలెబ్రేస్ విధానాన్ని మార్చుకొని ఇంజనీరింగ్ వాళ్ళ చేయడానికి డిప్లమా కోర్నిర్మాణం అనేది వేగంగా మనం సాధించగలుగుతాము ఏ యువతను మనం తెలంగాణ పునర్నిర్మానంలో భాగస్వామ్యం చేయాలంటే నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన శిక్షణ వీళ్ళకి ఇవ్వాలి నాణ్యమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయాల్సిన అవసరం మనందరి మీద ఉన్నది దానికి సంపూర్ణంగా ఎన్ని వేల కోట్ల రూపాయల మీసాల విద్యాశాఖకు 21 వేల కోట్ల రూపాయల కేటాయించినము భవిష్యత్తులో ఇంకా నిధులు పెంచుతాము ఇది ఖర్చు కాదు భవిష్యత్ తరాలను నిర్మించడానికి పెడుతున్న పెట్టుబడే ఈ పెట్టుబడే తెలంగాణను బలోపేతం చేస్తుంది తెలంగాణను అభివృద్ధి పదం వైపు నడుస్తూ నడిపిస్తుంది తెలంగాణ ప్రతిష్ట నిలబెడుతుంది ఈరోజు ఈ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కాలేజెస్ మీద పెడుతున్న పెట్టుబడి మనం ఖర్చుతో చూడొద్దు దీని భవిష్యత్ తరాల పెట్టుబడిగా చూడాలి అందుకే ఈ బాధ్యత ఈ రెస్పాన్సిబిలిటీ నేనే తీసుకున్న నేనే స్వయంగా పర్యవేక్షిస్తా భవిష్యత్తులో నేను కూడా ఎక్కడికి వెళ్ళినా రెసిడెన్షియల్ స్కూల్స్ విజిట్ చేస్తా పిల్లలతో ఇంటరాక్ట్ అవుతా మీ నాణ్యమైన భోజనం ఏ విధంగా ఉందో పరిశీలిస్తా ఎవరైనా ఎక్కడైనా తప్పిదాలకు పాల్పడితే కచ్చితంగా ఇదే విద్యార్థిని విద్యార్థులను ఒక మిస్ కమిటీగా పెడితే వన్డే కాడి నుంచే వడ్డించేవరకు ఈ పిల్లలు స్వయంగా పర్యవేక్షించింది అనుకో వాళ్ళ కోసం వన్డే వంట నాణ్యత ఉందా లేదా వాళ్ల కోసం వడ్డించ భోజనం నాణ్యత ఉందా లేదా అనేది పరిశీలించుకునే అవకాశం ఇస్తే వాళ్ళు మానిటరింగ్ చేసుకుంటారు ఎక్కడైనా తప్పిదం జరిగితే వాళ్లే సర్దుకుని అవకాశం ఉంటది కాబట్టి ఆల్ రెసిడెన్షియల్ స్కూల్స్లో నేను అధికారులకు సూచన చేస్తున్న మెస్ మేనేజ్మెంట్ కమిటీలను విద్యార్థుల నుంచి ఒక కమిటీ ఫోన్ చేసి వాళ్లను కొంతమందిని పరిశీలించడానికి పెట్టుకుంటే వాళ్లే సూపర్వైజర్ చేసుకుంటారు...

లేకపోతే వాళ్లకు మనం ఇస్తున్న నిధులు సరిపోతున్నాయా లేదా వాళ్లే అంచనా వేసుకుంటే వాళ్ళు స్పష్టంగా ఒక మంచి కార్యక్రమాన్ని తీసుకోవడానికి అవకాశం ఉంటుంది మెస్ మేనేజ్మెంట్ కమిటీలలో కూడా ఈ పిల్లల్ని భాగస్వామ్యం చేసి ఆ కమిటీ ఆదేశాలిస్తూ మీ అందరికీ మరొక్కసారి ఇప్పటివరకు ఇక్కడ మీ మీ నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థిని విద్యార్థులకు అదే విధంగా లెఫ్ట్ లో గానే లేకపోతే తన డాక్టర్స్ గా మీ తరపున ఐఐటీలో సెలెక్ట్ అయిన విద్యార్థులు విద్యార్థులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ అందరి దగ్గర సెలవు తీసుకుంటున్న ధన్యవాదాలు.......

**ఈ సందర్భంగా కాలే యాదయ్య పాయింట్స్:**

1) చేవెళ్ళ నియోజకవర్గం హైదరాబాద్ కు దగ్గరగా ఉన్న నియోజకవర్గం నా నియోజకవర్గంలో సందర్శనకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు.

2) చేవెళ్ళ రోడ్ల అభివృద్ధి కి పంచాయితీ రాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ ఫండ కింద దాదాపు 300 కోట్లు అవసరం ఉన్నది కావున మంజూరు చెగలారని నా మనవి..



## అమరుల త్యాగఫలమే భద్రాచల నియోజవర్గ అభివృద్ధి

### సీపీఎం జిల్లా కార్యదర్శి కనకయ్య

భద్రాచలం, డిసెంబర్ 14 (వాయిస్ టుడే): ఈ ప్రాంత ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం పలువురు సీపీఎం నాయకులు ప్రాణత్యాగం చేశారని సీపీఎం భద్రాద్రి జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. అమరుల త్యాగ ఫలితంగానే భద్రాచలం నియోజవర్గ అభివృద్ధి చెందిందని సిపిఎం సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్ పేర్కొన్నారు. శనివారం నక్సల్స్ చే 1985 లో హత్య కావించబడిన బండారు చందర్రావు 39 వ. వర్ధంతి సభ ను శనివారం భద్రాచలం లో నిర్వహించారు. కుటుంబాల కంటే ప్రజలే ముఖ్యమని నమ్మి ఈ ప్రాంత ప్రజల కోసం తుది శ్వాస విడిచే అంతవరకు బండారు చందర్రావు, యలమంచి సీతారామయ్య, టీవీఆర్ చంద్రం, బిఎస్ రామయ్య, శ్యామల వెంకటరెడ్డి, బత్తుల భీష్మారావు వంటి నాయకులు ఉద్యమాలు నిర్మించారని గుర్తు చేశారు. కనీస మౌలిక వసతులు కూడా లేని రోజులలో ప్రజలను చైతన్య పరుస్తూ జమీందార్ గిరి, పెత్తందారులకు వ్యతిరేకంగా కూలిపోరాటాలు, నిర్వహించి మన్యం అభివృద్ధికి బాటలు వేశారని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుతం కష్ట కాలంలో ఉన్నప్పటికీ సీపీఎం తిరిగి పుంజుకొని భద్రాచలం గడ్డపై ఎర్రజెండా ఎగురుతుందని అన్నారు. త్యాగాలు చేసిన నాయకుల చరిత్రను నేటితరం యువత కు తెలియజేయాలని కోరారు. సభకు సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, నాయకులు జిఎస్ శంకర్రావు, ఎం.బి. నర్సారెడ్డి, సున్నం గంగ, ఎర్రంశెట్టి వెంకటరామారావు, పారిల్లి సంతోష్ కుమార్, డి. సీతాలక్ష్మి, బిబిజి తిలక్, నాదెండ్ల లీలావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రమేష్ చంద్ర, బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు బొల్లి పృథ్వీ రాజ్, సింధా పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యాచకులకు దివ్యాంగులకు రగ్గులు పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 14: చలి తీవ్రత పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో స్వర్గీయ కోనేరు నాగేశ్వర్ రావు ఇంటి వద్ద బస్టాండ్ లో ,పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో రోడ్ల పక్కన ఉండే ఎంతోమంది అనాధలు చలి తీవ్రతను తట్టుకోలేక ఇబ్బంది పడుతుంటే వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 50 రగ్గులు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ లయన్ మన్నెం జవహర్ రెడ్డి ముఖ్య అతిధి గా పాల్గొని మాట్లాడుతూ ఇలానే ప్రతి ఒక్కరు సమాజంలో ఎంతో మంది పేదలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోనేరు ట్రస్ట్ చైర్మన్ లయన్ కోనేరు పూర్ణ చందర్ రావు, సీనియర్ లయన్ లీడర్ లయన్ మోరిసెట్టి మోహన్ రావు, లయన్స్ క్లబ్ కొత్తగూడెం అధ్యక్షుడు షేక్ దస్తగిరి , కోశాధికారి లయన్ చెరుకు శ్రీనివాస్ , లయన్ శ్రీశైలం జయ కుమార్ , ఉపాధ్యాయుడు చందర్ రావులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

### జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి, డిసెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఉంచామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. పేకాట, కోడి పందాలపై ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఎస్ రాయవరం పోలీస్ స్టేషన్ పరిధి లో పి ధర్మవరం అగ్రహారం గ్రామం శివార్లలో పేకాట ఆడుతున్న వారిపై ఎస్బీ ఇన్స్పెక్టర్ బాల సూర్యా రావు , ఎస్ రాయవరం ఎస్సై విభీషణ రావు , ఎలమంచిలి రూరల్ ఎస్సై ఉపేంద్ర మరియు సిబ్బంది దాడి చేసి పేకాట ఆడుతున్న 23 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారి వద్ద నుంచి 1,89000 రూపాయల నగదు 18 మొబైల్ ఫోన్లు,12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.




## ముగ్గురు దొంగలు అరెస్ట్

### నాలుగు లక్షల విలువైన బంగారు వెండి స్వాధీనం

కైకలూరు, డిసెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి): కైకలూరు పోలీసులు ముగ్గురు దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి నాలుగు లక్షల రూపాయలు విలువైన బంగారు, వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే తంగెళ్ళమూడి పంచాయతీలోని ఒక ఇంట్లో దొంగతనానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను కైకలూరు పోలీసులు అరెస్టు చేశారు. కైకలూరు టౌన్ ఎస్సై వెంకట్ కుమార్, టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో మున్నా,కార్తీక్ సాయి, హరి లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి నాలుగు లక్షల రూపాయలు విలువైన 56 గ్రాముల బంగారం, 700 గ్రాముల వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై వివిధ పోలీస్ స్టేషన్లో పలు కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.



## డైట్ మెనూ ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయంవెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 14: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ఉప్పుసాక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల ఉప్పుసాక లో నిర్వహించిన డైట్ మెనూ ప్రారంభోత్సవ వేడుకలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం సరస్వతీదేవి విగ్రహానికి,మహాత్మా గాంధీ విగ్రహానికి,సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి ,అంబేద్కర్ విగ్రహాలకు కొబ్బరికాయలు కొట్టి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం పాయం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య కు ప్రధాన పాత్ర పోషిస్తూ విద్యార్థులకు పెద్ద పీఠం వేసిందని అనేక గ్రామాల నుంచి వచ్చి చదువుకునే విద్యార్థులకు హాస్టల్ వసతులను దృష్టిలో పెట్టుకుని డైట్ మెనూ ప్రారంభించిందని విద్యార్థుల తల్లిదండ్రులు మీ బిడ్డలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని మీ బిడ్డలు ఉన్నత చదువు చదివి రేపటి భవిష్యత్తుకు అనేక రంగాలలో ఉద్యోగాలు సాధించి దేశానికి కుటుంబానికి ఆదర్శంగా నిలవాలని తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజలపై మొయ్యలేని భారాన్ని మోపి రాష్ట్రంపై ఆర్థిక భారాన్ని పెంచిందని అయినా గాని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని హామీలను నెరవేరుస్తూ ప్రజల ఆశీస్సులు పొందుతుందని తెలియజేశారు అనంతరం ఎన్ సి సి విద్యార్థికి గోల్డ్ మెడల్ అందజేశారు అనంతరం విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో హాస్టల్లో భోజనం చేసిన లిపినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు,ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,పేరెంట్స్,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లోని అన్ని మండలాల్లో నూతనంగా బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలి

**ఒక బూత్ లో 100 ప్రాథమిక సభ్యత్వాలు అయితేనే బూత్ కమిటీ ఎన్నిక జరగాలి**

**బీజేపీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి చంద్రశేఖర్**



కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 14: బీజేపీ సభ్యత్వ నమోదు, క్రియాశీల సభ్యత్వ నమోదు, సంస్థాగత ఎన్నికలు, బూత్ కమిటీలు, మండల కమిటీ ల ఎన్నిక ల విషయమై సంఘటన పర్వ్ కార్యక్రమంలో భాగంగా నేడు బీజేపీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, అసెంబ్లీ కన్వీనర్ లు, మోర్చ అధ్యక్షుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా లోని అన్ని మండలాల్లో అర్హత సాధించిన బూత్ లలో నూతనంగా బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలనీ అన్నారు. ఒక బూత్ లో 100 ప్రాథమిక సభ్యత్వాలు అయితేనే బూత్ కమిటీ ఎన్నిక జరగాలనీ అన్నారు. బూత్ కమిటీల ఎన్నిక అనంతరం అందరి సమన్వయంతో మండల కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. బూత్ కమిటీలె పార్టీ కి పునాదులు అని బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటేనే అన్ని స్థాయిల్లో ఎన్నికలు గెలవగలము అని మహారాష్ట్ర లో పార్టీ అదే విధంగా గెలిచిందని అన్నారు. ఇప్పటి నుండే పార్టీని పటిష్ఠం చేసి రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి అధికారంలోకి రావాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తారా, రాష్ట్ర నాయకులు మురళీధర్ గౌడ్, నేరెళ్ల ఆంజనేయులు, బాణాల లక్ష్మరెడ్డి, రాజులు, కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, రాము, అసెంబ్లీ కన్వీనర్ లు లక్ష్మారెడ్డి, లింగారావ్, శ్రీనివాస్, నాయకులు మోటూరి శ్రీకాంత్ వేణు,బాలరాజు, సంతోష్ రెడ్డి, నెహ్యల్, పాల్గొన్నారు.




## ఘనంగా ప్రభోత్సవం

మక్తల్ డిసెంబర్ 14 వాయిస్ టుడే ప్రతినిధి: మఖ్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం సాయంత్రం ప్రభోత్సవం నిర్వహించారు. స్వామి వారి ఉత్సవ మూర్తిని చిన్న తేరుపై ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత చిన్న తేరును లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. అంతకు ముందు ఉదయం ఆలయంలో ప్రధాన ధర్మకర్త ప్రాణేశాచారి, ఆనంద్ తీర్థాచారి ఆధ్వర్యంలో పవమాన హోమం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత హోమంకు హాజరయ్యారు. బి కొండయ్య బిజెపి రాష్ట్ర నాయకులు మున్సిపల్ చైర్మన్ ,పావని మల్లికార్జున్, వైస్ చైర్మన్ అఖిల రాజశేఖర్ రెడ్డి ,బలరాం రెడ్డి , దేవర్ ఇంటి నరసింహారెడ్డి ,ఈ సందర్భంగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఈవో శ్యాంసుందరాచారి, సిబ్బంది శ్రీనివాస్, సీఐ చంద్రశేఖర్, ఎస్సైలు భాగ్యలక్ష్మి రెడ్డి, నవీద్, అశోక్ , స్థానిక నేతలు కట్టా సురేష్ గుప్తా, భీంరెడ్డి , ఆడెం శ్రీనివాస్, వాకిటి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
ఆదివారం, 15 డిసెంబరు 2024




## జనహిత అన్నపూర్ణ 301 వ అన్నదాన కార్యక్రమం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి డిసెంబర్ 14 2024 (వాయిస్ టుడే) : జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 301 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ రోజు 301 వ సారి దాతల కోరిక మేరకు దాత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ తొంగల సత్తక్క-మల్లేష్ దంపతుల ముద్దుల మనుమడు అశ్విక్ వర్మ పుట్టినరోజు సందర్భంగా యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ మాజి మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరి బాబు, %భూజజ% ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, ఓబిసి వైస్ చైర్మన్ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్, బెల్లంపల్లి పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత పాటిస్తూ లక్ష్యాలు సాధించాలి

**రోజుకు కనీసం 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా సాధించాలి**

**అన్ని ఏరియాల జీఎం.లకు ఎండీ ఎన్.బలరామ్ ఆదేశం**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 14: ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మార్చి 31 వరకు ఇకపై రోజుకు 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలని సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ పిలుపునిచ్చారు. శనివారం నాడు హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉత్పత్తి, నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. లక్ష్యాల మేరకు ఉత్పత్తి సాధిస్తున్న గనులను, ఏరియాలను ఆయన అభినందిస్తూ, వెనుకబడి ఉన్న ఏరియాలు ఇప్పుడు పుంజుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లక్ష్యాల సాధనతో పాటు నాణ్యతకు, రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నాణ్యత తగ్గినట్లయితే వినియోగదారుల విశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఏరియాలో పై అధికారుల నుంచి కిందిస్థాయి వరకు అందరూ దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియటానికి ఇంకా 108 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని, ఈ సమయాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేస్తూ రోజుకు కనీసం 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని అదే మోతాదులో బొగ్గు రవాణా నిర్వహించాలన్నారు. బొగ్గు రవాణాకు ఎటువంటి ఆటంకం లేకుండా, ఎప్పటికప్పుడు రైల్వే అధికారులతో సంప్రదిస్తూ వినియోగదారులకు సకాలంలో బొగ్గు అందచేయాలని సూచించారు. విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత రాకుండా తగినంత బొగ్గును అందజేసే బాధ్యత మనపై ఉందని ఆయన తెలియజేశారు.



## బీజేపీ పార్టీ కార్యాలయంలో బూత్ కమిటీల నియామకం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో వివిధ బూత్ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎలక్షన్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బడుగు జాంగిర్ రావడం జరిగింది వీరి సమక్షంలో పట్టణంలోని 14 బూతుల గాను 11 బూతు అధ్యక్షుల నియామకం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రతి బూతు నుండి పది మంది సభ్యులు వచ్చి అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శీను పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి పట్టణ ఉపాధ్యక్షులు బందరు మల్లేష్ గౌడ్ బోడ రాధా మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రంగ రేఖ సీనియర్ మహిళా నాయకురాలు బొమ్మగాని రాజమణి పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు మందోజు నరేష్ బొజ్జ శివ గోగి కార్ శివ సాయి శివరాత్రి శ్రీశైలం కర్ర లక్ష్మయ్య గోపాల ప్రవీణ్ పబ్బాలు మహేందర్ వాల్మీకి అజయ్ నల్ల వాసుదేవ రెడ్డి ఆకుల దేవేందర్ గుల్లపల్లి వినోద్ కాలూరి విజయ్ బూడిద నవీన్ బోడ బుచ్చిబాబు పలుగుల సురేష్ కర్రే శ్యామ్ సుధ గాని శివ భీమ గాని శ్రీకాంత్ సంద ప్రవీణ్ గాదె వంశీ కంసాని చిన్న తదితరులు పాల్గొన్నారు.

## టెన్నిస్ టోర్నమెంట్‌లో స్కూల్ సెనా జట్టు విజయం

భద్రాచలం, డిసెంబర్ 14 ( వాయిస్ టు డే ). భద్రాచలం లో జరుగుతున్న, స్టేట్ లెవెల్ లైట్ వెయిట్ టెన్నిస్ బాల్ టోర్నమెంట్ లో స్కూల్ సెనా జట్టు విజయం సాధించింది. స్కూల్ సేన, భిక్షు లెవెన్ జట్ల మధ్య హోరాహోరీ గా శనివారం జరిగిన మ్యాచ్ లో స్కూల్ సెనా జట్టు విజయం సాధించింది. ఈ జట్టుకి విజయం లో కీలక పాత్ర పోషించి ఆడిన చంద్ర కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ man of the అవార్డు లభించింది. చంద్ర కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ని బిఆర్ఎస్ పట్టణ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అందజేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామకృష్ణ , లంకపల్లి విశ్వనాథ్, బద్ది బాబి, చిట్టిమల్లు అనిల్ కుమార్, గఫూర్ పాల్గొన్నారు.




# నాణ్యత విద్య, పౌష్టిక భోజనం ప్రభుత్వ ఉద్దేశ్యం

**కార్పొరేటర్ స్థాయి**

**విద్య భోధన అందిస్తున్నాం: ఎమ్మెల్యే నాయిని**

**ప్రతిపక్షాల ఉచ్చులో**

**ఆశ్రమ పాఠశాల సిబ్బంది పాడుకుడదు**

**గతం గంటే నేడు మెరుగైన వసతులు కల్పిస్తున్నాం**

**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన**

**ఎమ్మెల్యే నాయిని**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య బోధన, నాణ్యతపరమైన భోజన సదుపాయాలను ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కాజీపేట 63వ డివిజన్ బిసి బాలుర వసతి గృహం మరియు హంటర్ రోడ్డులోని మైనారిటీ బాలికల వసతి గృహాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలలో పెంచిన 40శాతం ఛార్జిలను అమలును ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఆశ్రమ పాఠశాలను తనిఖీలు చేశారు. భోజన శాల, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులకు గత 16 సంవత్సరాల నుండి ఉన్నటువంటి కాస్మెటిక్ చార్జీలను 200శాతం పైగా పెంచడం జరిగిందన్నారు. అన్ని వసతి గృహాలు మరియు గురుకుల విద్య సంస్థల లోని విద్యార్థిని విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత అవసరాలను అలాగే పేద సామాజిక ఆర్థిక నేపథ్యాల విద్యార్థుల పోషకాహార అవసరాలను తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చాలా ప్రత్యేక దృష్టిని సారించిందాన్నారు. ప్రపంచ స్థాయి విద్యా మరియు పాఠ్యేతర మౌలిక సదుపాయాలను అందించడంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్ ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల అభివృద్ధికై నిబద్ధతను చూపించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏకరీతి ఆహార ప్రణాళికను ఏర్పాటు చేయడం మరియు డైట్ తయారీ మరియు సర్వింగ్ మెథడాలజీ యొక్క ప్రమాణీకరణ చేపట్టి తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మారుమూల వసతి గృహాలు మరియు గురుకుల విద్యాసంస్థల లోని విద్యార్థిని విద్యార్థులకు పోషకమైన ఇంకా రుచికరమైన ఆహారాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ విధమైన నిబద్ధత భారతదేశంలోనే మొదటిది మరియు ప్రపంచంలోని ఏ దేశంలోనూ ఈ విధమైన కార్యాచరణ చేపట్టడం జరగలేదని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. స్టోర్జ్ లే అవుట్ కిచెన్ ఫ్లోర్ మేనేజ్ మెంట్ ప్రొవిజన్ ప్రొక్యూర్మెంట్ మరియు డిస్ట్రిబ్యూషన్ తో పాటు డైనింగ్ ఏరియా మేనేజ్మెంట్ మరియు ఫుడ్ సర్వింగ్ ప్రాక్టీస్ ల ప్రమాణీకరణ వంటివి ఆహార సరఫరా నాణ్యతను నిర్ధారిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఆహారంలో ఎలాంటి కలుషితం కాకుండా మరియు ఫుడ్ పాయిజనింగ్ వంటివి జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. తదుపరి నెలల్లో ప్రణాళికాబద్ధమైన నిరంతర శిక్షణ మరియు పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు. అనంతరం మైనారిటీ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, వారి తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ వసతి గృహాలు రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ మెను ప్రారంబించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: సంక్షేమ వసతి గృహాలు రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమన్నీ యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో పరిసర ప్రాంతాలను సందర్శించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేస్తూ, భోజనం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు, ప్రతిరోజు విద్యార్థులకు వైద్యం ఎలా అందిస్తున్నారో తెలుసుకున్నారు. అనంతరం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపును ప్రారంభించారు.




## ఓరియంట్ సిమెంట్ ఆధ్వర్యంలో అమ్మ అనాధ శరణాలయానికి సరుకుల పంపిణీ

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి డిసెంబర్ 14 : ఓరియంట్ సిమెంట్ కంపెనీ లిమిటెడ్ దేవాపూర్ వారు సేవా దృక్పథంతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఈ సంవత్సరమునకు గాను బెల్లంపల్లి పట్టణంలోని అమ్మ అనాధ శరణాలయం నకు సంవత్సరమునకు సరిపడా నిత్యవసర సరుకులు అన్నీ కూడా సుమారు రెండు లక్షల రూపాయల విలువగలిగినవి ఇవ్వడం జరిగింది. కంపెనీ ప్రతినిధులు ఈ న్నిత్యవసర సరుకులను అమ్మా అనాధ శరణాలయం ప్రధాన కార్యదర్శి వ్యవస్థాపకులు అయినా దుర్గం భాగ్యలక్ష్మి కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల గిరిధర్, యూనిట్ హెడ్ ఆనంద్ కులకర్ణి, సీనియర్ హెచ్ఆర్, సీనియర్ జిఎం, హెచ్ఆర్, పేజియం ఉమా శంకర్ రావు, తిరుపతి, సంతోష్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మ అనాధ శరణాలయం వ్యవస్థాపకులు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మా అనాధ శరణాలయానికి ఆకలి తీర్చడానికి సేవా దృక్పథంతో నిత్యవసర సరుకులు అందించిన కంపెనీ అధికారులకు, అనధికారులకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా మా అధ్యక్షులు శర్మకి, బాధ్యులు మోహన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. సరుకులు పిల్లల సమక్షంలో అందించడం జరిగింది. అనాధ శరణాలయానికి పిల్లల ఆహారం కోసం సహకరిస్తున్న సహకరించిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజలందరూ లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలి

: మేజిస్ట్రేట్ శివ నాయక్. భద్రాచలం, డిసెంబర్ 14 (వాయిస్ టు డే ). రాజీమార్గ మే రాజమార్గమని భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్ అన్నారు. ప్రజలందరూ లోక్ అదాలత్ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. భద్రాచలం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోటా దేవదానం అధ్యక్షతన నిర్వహించిన లోక్ అదాలత్ లో ముఖ్యఅతిథిగా భద్రాచలం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్ ప్రసంగిస్తూ రాజీమార్గం ఒకరిపై ఒకరు పెట్టుకున్నటువంటి కేసులను ఈ లోక్ అదాలత్ ద్వారా రాజీపడేటువంటి అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. బ్యాంకుకు సంబంధించిన కేసులను కూడా ఈ లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. భార్యాభర్తలు కేసులలో కూడా రాజీ పడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ కార్యదర్శి పూసల శ్రీనివాస చారి, న్యాయవాదులు గోడపర్తి నాగరాజు కొడాలి శ్రీనివాస్, పేరాల వెంకటేశ్వర్లు, పేరాల నాగరాజు, సత్యనారాయణ, అరుణ్ చంద్, ఎం వి రమణ, మల్లేష్, ప్రకాష్, సాధనపల్లి సతీష్, తిరుమలరావు, లలిత, తరుణి, శారద, అరుణ, సంధ్య, విద్యాధరి పాల్గొన్నారు. ఈ లోక్ అదాలత్ నందు జడ్జి కొత్తగా ఒక పేకాట కేసులో 11మందికి కమ్యూనిటీ సర్వీసెస్ క్రింద ట్రైబల్ డిగ్రీ బాయ్స్ హాస్టల్ లో మూడు గంటల పాటు క్లీన్ అండ్ గ్రీన్ వర్క్ చేయాలని సూచించారు.

## ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన అవసరం లేదు

**వీధి వ్యాపారుల రక్షణ చట్టం 2014 ప్రకారం పోరాడుదాం**

**చిరు, వీధి వ్యాపార సంఘాలు పలు డిమాండ్స్**




హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: చిరు వ్యాపారులు ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన అవసరం లేదని భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం బీఆర్టీయూ హనుమకొండ జిల్లా కమిటీ నాయకులు తెలిపారు. శనివారం బీఆర్టీయూ ఆధ్వర్యంలో కాజీపేట మీడియా పాయింట్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్టీయూ అధ్యక్షులు నాయిని రవి, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు ఎండీ ఇస్మాయిల్ మాట్లాడుతూ చిరు, వీధి వ్యాపారుల రక్షణ చట్టం 2014 ప్రకారం మనకు న్యాయంగా దక్కాల్సిన హక్కుల కోసం పోరాడుదాం అని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం, అధికారులు హనుమకొండ, కాజీపేట, వరంగల్ ప్రాంతాల్లో అధికారులు కూల్చిన చిరు, వీధి వ్యాపారుల దుకాణాలను పునర్ నిర్మించే వరకు పోరాడుతాం అని అన్నారు. గతంలో మాదిరిగా వీధి, చిరు వ్యాపారుల పక్షాన ప్రజాప్రతినిధులు నిలవాలని, వారి జీవితాలను రోడ్డున పడే విధంగా చర్యలు చేపట్టకూడదని కోరారు. గత ప్రభుత్వం మాదిరిగా చిరు, వీధి వ్యాపారులకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చిరు, వీధి వ్యాపార సంఘాల తరపున పలు డిమాండ్స్ చేశారు. నగరంలో చిరు, వీధి వ్యాపారాల నిర్వహణకు అవసరమైన కేంద్రాలను ఏర్పాటు చేయాలని, వర్తకులకు కావాల్సిన షెడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని, జీడబ్ల్యూఎంసీ అధికారులు చిరు, వీధి వ్యాపారులకు సర్టిఫికెట్లు, ఐడీ కార్డులు జారీ చేయాలి అలాగే చిరు వ్యాపారుల, వీధి వర్తకుల కమిటీలను ఏర్పాటు చేసి - వారి ద్వారా వృత్తి శిక్షణ తరగతులు నిర్వహించాలని.. జిల్లా, నగర పరిధిలో ఉన్న చిరు వ్యాపారుల, వీధి వర్తకుల సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షత నిర్వహించి, హక్కులను రక్షించాలి - చిరు వ్యాపారుల రక్షణ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని, చిరు వ్యాపారుల, వీధి వర్తకులకు ప్రభుత్వ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు ఇంజాల మల్లేశం, రఘు, అరుణ్, శాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం దీవెనలు నాకు ఉన్నాయి: నాయిని

**ఎన్నికల సమయంలో నిండు మనసుతో ప్రభువు ఆశీర్వదించాడు**



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: ప్రభువైన ఏసుక్రీస్తు మరియు క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం దీవెనలు తనకు ఉన్నాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. శనివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని కరుణాపురం లో ప్రముఖ క్రిస్టియన్ మందిరం క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరంలో సంగాల పాల్సన్ రాజ్ మరియు డాక్టర్ ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కడియం శ్రీహరి తో కలిసి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల సమయంలో క్రీస్తు జ్యోతి మందిరానికి వచ్చినప్పుడు పాల్సన్ రాజ్ ప్రత్యేకంగా ఆశీర్వదించారని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచినా తరువాత మళ్ళీ రావాలని సెలవిచ్చారని ఎమ్మెల్యే నాయిని గుర్తు చేసుకున్నారు. ఈ క్రిస్మస్ వేడుకలో ఏఐసీసీ ఎస్సి సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## పేద క్రీడాకారులను ప్రోత్సహిస్తాం: రాజ్ కుమార్ రెడ్డి



నారాయణపేట, వాయిస్ టుడే: పేద క్రీడాకారులను ప్రోత్సహించేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా నారాయణపేట పట్టణంలో అథ్లెటిక్ క్రీడాకారులకు రూ.35 వేల విలువగల డ్రెస్సులను అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేదరికం కారణంగా చదువులకు దూరమవుతున్న విద్యార్థులను, పేదరికంతో క్రీడారంగంలో వెనుకబడి ఉన్న క్రీడాకారులకు చేయూతనిచ్చేందుకు తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. గతంలో తమ సంస్థ ఆధ్వర్యంలో ఎంతో మంది క్రీడాకారులకు, పేద విద్యార్థులకు పుస్తకాలు, స్పోర్ట్స్ డ్రెస్సులు, ల్యాప్‌టాపులను అందించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తమ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్సులను అందించిన రాజ్ కుమార్ రెడ్డిని అథ్లెటిక్ విభాగం నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పీఈటీ సురేష్, డైరెక్టర్ రమణ, శ్రీధర్, నరసింహులు, గణేష్, విద్యాసాగర్, భానుప్రకాష్, కోచ్ హారిక, ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, బాలాజీ, గోపాల్, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి, ఉమేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, సంతోష్, అభిషేక్ రెడ్డి, రమణ, అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.